بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3

సంచిక 40

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

04 అక్టోబర్ 2018, 23 మెహర్రం 1440 హి.ఖ, 04 ఇఖా 1397, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یُّؤۡتِی الۡحِکۡمَۃَ مَنۡ یَّشَآءُ
ۚ وَمَنۡ یُّؤۡتَ الۡحِکۡمَۃَ
فَقَدۡ اُوۡتِیَ خَیۡرًا کَثِیۡرًا ؕ
وَمَا یَذَّکَّرُ اِلَّاۤ اُولُوا الۡاَلۡبَابِ ○

**" తనకు ప్రీతి పాత్రుడైన వానికి అతడు వివేకమును ప్రసాదించును. ఇట్లు వివేకము పొందిన వాడు నిశ్చయముగా సర్వ సంపదలు పొందినవాడు. వివేకవంతులు తప్ప మరెవడును ఉపదేశమును పొందదు. "**

**(బఖ్రహ్ : 269)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**ఓ మిత్రులారా! క్షుణ్ణముగా పరిశీలించండి, ఆపై దేవుడికి భయపడుదు. ఇది ఏ మాత్రము మానవుని కార్యరచన కాదు. ఈ సూక్ష్మాంశములు, వివేకములు మానవుని అవగాహన శక్తికి అతీతమైనవి. ఒకవేళ బరాహీనే అహ్మదియ్య రచించుచున్న కాలంలో, నాకు ఇలాంటి వ్యూహాన్ని రచించాలనే ఆలోచన ఉన్నచో ఆ బరాహీనే అహ్మదియ్యాలో మరియమ్మ కుమారుడైన ఏసు మరల ఆకాశము నుండి వచ్చునని నేను ఎందుకు వ్రాస్తాను.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ఇది ఈ సూక్తికి అనుకూలముగా ఉన్నది. అనగా నఫఖ్నా ఫీహి మిన్ రూహినా కావున ఇక్కడ ఒక విధముగా జాతీయంగా మరియం గర్భములో ఏసు ఆత్మ పడినది. దాని పేరే పరిశుద్ధాత్మ. ఆ తరువాత బరహీనే అహ్మదియ్య చివరి పుట 556లో మరియం గర్భంలో గల ఏసు జననంను గూర్చి ఈ విధముగా దైవవాణి అందినది. **యా ఈసా ఇన్ని ముతవఫ్ఫీక వ రాఫిఉక ఇలయ్య వ జాఇలుల్లజీన అత్తబూక ఫౌకల్లజీన కఫరూ ఇలా యౌమిల్ ఖియామతి** ఈ సూక్తిలో నాపేరు ఈసా అని నామకరణం చేయడమైనది. పుట 496లో ప్రాణం పోయబడినదని తెల్పిన ఆ ఈసా జన్మించినాడని ఈ దైవవాణి నిరూపించినది. ఈ విధముగా నేను మరియమ్మ కుమారుడైన ఏసును. ఎందుకనగా నా ఏసు లక్షణము, మరియం లక్షణము రెండు దేవుని అనుగ్రహం వలనే కలిగినవి. ఇందుకు బరాహీనే అహ్మదియ్య పుట 496 మరియు 556లను చూడండి. అంతేగాకా ఈ సంఘటననే తహరీమ్ అధ్యాయములో ఎంతో విపులీకరించి భవిష్యవాణి రూపంలో తెలుపడమైనది. ఈ సమాజంలో ఈసా ఇబ్నే మరియం (మరియమ్మ కుమారుడైన ఏసు) ఏ విధముగా అవతరించుననగా, ముందుగా ఒక వ్యక్తి (స్వభావరీత్యా) మరియంగా తిర్చిదిద్దబడి, ఆ తరువాత అతనిలో ఏసు ప్రాణం (స్వభావం) ను పోయబడును. అనగా అతడు మరియం తత్వంలో కొంత కాలం సంరక్షించబడి, ఆ తరువాత ఏసు ధార్మికతతో జన్మించును. ఈ విధముగా అతడు మరియమ్మ కుమారుడైన ఏసు అనబడును. ముహమ్మది ఇబ్నే మరియంను గూర్చిన ఈ వార్త పవిత్ర ఖుర్ఆన్‌లో అనగా తహ్రీమ్ అధ్యాయములో నేటి నుండి 1300ల సంవత్సరాలకు పూర్వము తెలుపడం జరిగింది. మరల బరాహీనే అహ్మదియ్యలో ఈ తహరీమ్ అధ్యాయములో ఈ విషయాన్ని అల్లాహ్ తాలాయే స్వయముగా విపులీకరించడం జరిగింది.

ఈ విషయము పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. కావున ఒకవైపు పవిత్ర ఖుర్ఆన్ మరోవైపు బరాహీనే అహ్మదియ్య గలదు. ఈ రెండింటిని న్యాయబద్ధముగా పరిశీలించుము. తహరీమ్ అధ్యాయములో గల ఈ భవిష్యవాణిని వివేకముతో, ధర్మబద్ధముగా ఆలోచించుము. ఈ సమాజంలో ఏ వ్యక్తి కూడ (స్వభావరీత్యా) మరియం కాలేదా?. మరియం నుండి ఏసుగా పరివర్తనం చెందలేదా?. ఒకరకముగా అతడు ఆయా స్వభావముల నుండే జనించును. అవి ఏవిధముగా బరహీనే అహ్మదియ్య భవిష్యవాణులకు అనుగుణముగా పూర్తి గావించబడినవి?. ఇవి మానవుని శక్తితో కూడినవా?. ఇలా పరివర్తనం చెందడం నాకు సాధ్యమేనా?. నన్ను ఇబ్నే మరియంగా పేర్కొనుటకు ఒక సూక్తిని అవతరింపజేయుమని ప్రాధేయపడుటకు పవిత్ర ఖుర్ఆన్ అవతరిస్తున్న సమయంలో నేను ఏమైన ఉన్నానా?. కావున నిన్ను ఎందుకు ఇబ్నే మరియంగా పేర్కొనబడడం జరిగింది అనే ఆరోపణ నుండి నన్ను విముక్తిడిని చేయుము. నేటి నుండి 20 నుండి 22 సంవత్సరాల పూర్వము అంతకు మించిన కాలంలో నేను నా గురించి ఒక దైవవాణిని సృష్టించుకొని అందులో నా పేరు మరియంగా పేర్కొనబడిందని ఆ తరువాత ఒక కథనమును రచించి గతంలో ఏ విధముగా మరియం ద్వారా ఏసు జన్మించబడినాడో అదే విధముగా నాలో కూడ ఏసు ఆత్మకు జీవం పోయడమైనదని తెల్పు మరొక దైవవాణిని సృష్టించుకొని ఆ తరువాత చివరిలో నేను మరియం నుండి ఏసుగా పరివర్తనం చెందానని బరాహీనే అహ్మదియ్య పుట 556లో పేర్కొని ప్రఖ్యాత పొందు ఒక వ్యూహ్యాన్ని నేను నా వైపు నుండి రచించగలనా?.

ఓ మిత్రులారా! క్షుణ్ణముగా పరిశీలించండి, ఆపై దేవుడికి భయపడుదు. ఇది ఏ మాత్రము మానవుని కార్యరచన కాదు. ఈ సూక్ష్మాంశములు, వివేకములు మానవుని అవగాహన శక్తికి అతీతమైనవి. ఒకవేళ బరాహీనే అహ్మదియ్య రచించుచున్న కాలంలో, అది రచించి కూడ చాలా కాలమైనది. నాకు ఇలాంటి వ్యూహాన్ని రచించాలనే ఆలోచన ఉన్నచో ఆ బరాహీనే అహ్మదియ్యలో మరియమ్మ కుమారుడైన ఏసు మరల ఆకాశము నుండి వచ్చునని నేను ఎందుకు వ్రాస్తాను. కావున ఈ విషయమును గూర్చిన పరిజ్ఞానం లభించిన రోజు స్వయముగా ఈ వాదన బలహీనపడును. అందుకే అతడు బరాహీనే అహ్మదియ్య యొక్క మూడవ భాగములో నా పేరును మరియం అని పేర్కొనడం జరిగింది.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 49-50)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (ఉపన్యాసం జల్సా సాలాన ఖాదియాన్ 2014)

## హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ సయ్యదహ్ నుస్రత్ జహాం బేగం గారి జీవిత చరిత్ర

అనగా ఓ గృహిణులారా! మీ నుండి ప్రతి మాలిన్యము దూరము చేయవలెనని, మీకు మంచిగా పవిత్రులుగా చేయవలెనని నిశ్చయముగా అల్లాహ్ గోరియున్నాడు. మీ గృహములలో చదువబడు అల్లాహ్ సూక్తులను, వివేకమును జ్ఞప్తియందుంచుకొనుము. నిశ్చయముగా అల్లాహ్ సూక్ష్మదర్శనుడు, పర్వజ్ఞుడు. (అల్ అహ్జాబ్:34,35)

గౌ॥ శ్రోతలారా!

(అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు.)

నేటి శుభప్రద సభలో అల్లాహ్ తన ఖదీజా, తన అనుగ్రహముగా వ్యక్తపరచిన, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన పవిత్ర వంశమునకు స్థాపకురాలుగా వర్ణించిన, ఈ కాలపు సర్వధర్మముల వాగ్దత్త, మసీహ్ పోలిక సతీమణిగా గర్వము పొందిన పవిత్ర వ్యక్తిత్వము హజ్రత్ సయ్యదహ్ నుస్రత్ జహాం బేగం రజియల్లాహు అన్హు సత్ప్రస్తావనను చేయుదును.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అంతిమ కాలములో అవతరించే తన సంపూర్ణ ఛాయ గురించి వార్తనందించుచు ఇట్లు కూడ తెలిపిరి. يَتَزَوَّجُ وَيُولَدُ لَهُ అనగా అతడు ప్రత్యేక స్థితులలో వివాహము చేసుకొనును, అతనికి శుభవార్త పొందిన సంతానము కూడ కలుగును.

దేవుని అవతార పురుషుని మాట పూర్తి అయినది. ఇస్లాం ద్వితీయ వ్యాప్తి సమయము ఆసన్నమయ్యెను. 19వ శతాబ్దపు చివరి నాలుగో వంతులో శుభోదయము తూర్పు నుండి ఉదయించెను. మార్గభ్రష్టులైన వారికి వారు సన్మార్గము చూపిరి.

ఇస్రాయీల్ సంతతి, ఇస్మాయీల్ సంతతి, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుగ్రహములకు వారసత్వమగుచున్న గృహములో వధువుగా అల్లాహ్ ప్రత్యేక అభీష్టము తీసుకొచ్చెను. ఆమె తలపై వధువు కిరీటం తొడగబడెను. ఈ ప్రపంచపు తుది భాగములో అందరి కంటే గొప్ప సత్యవంతుని వధువుగా చేయబడిరి. ఆమెకు దైవ కాంతులు జన్మించెను. భవిష్యత్తులో ప్రపంచ విముక్తి, శాంతి, ఆధ్యాత్మిక, ప్రాపంచిక అభివృద్ధులకు ఆధారముగా వారు నిర్ణయించబడిరి. ఆమె దేవుని శుభముల జోలిలో పెరిగిరి.

ఈ వివాహము గురించి హజ్రత్ అమ్మాజాన్ వంశములో ఒక సత్యవంతునికి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు దైవవాణి అందుట హజ్రత్ అమ్మాజాన్‌కు అల్లాహ్ తరపున మరో గౌరవము అందుటయే. అనగా ఈ వివాహము పూర్తిగా అల్లాహ్ అభీష్టము మేరకే జరిగెను. ఈ విషయముల వలన హజ్రత్ అమ్మాజాన్ స్వంత విశిష్టతల వలన కూడ అహ్మదియ్యా సంఘ స్థాపకులు వారిని చాలా ప్రేమించేవారు. వారిని ఎంతో ఆదరించి, గౌరవించేవారు. వారిని తమ కొరకు ఒక శుభకర ఉనికిగా భావించేవారు. హజ్రత్ అమ్మాజాన్ కూడ ఈ విషయమును బాగా గమనించేవారు. కొన్ని సార్లు ఎంతో ఆప్యాయత, సగౌరవముతో "నా రాకతో మీ జీవితములో శుభముల పరంపర మొదలైనది" అని అనేవారు. బదులుగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిరునవ్వుతో "అవును ఇది నిజమే" అని సమాధానమిచ్చేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను హజ్రత్ అమ్మాజాన్ ఎంతో ప్రేమించేవారు. రెండు యదలలో ఒకే హృదయము కొట్టుకుంటున్నట్లు అనిపించేది. సాధారణ భార్యాభర్తలలో సంభవించే వివాదములు వారిలో ఎన్నడు సంభవించలేదు. వారు దూరదృష్టి కలిగి యుండిరి. మొట్ట మొదటగా నా భర్తకు ఏ ఏ విషయములు ఇష్టములో వారు తెలుసుకొనుటకు ప్రయత్నించిరి. ఈ విషయమునే హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ గారిట్లు తెలిపిరి.

"హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్‌ను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో గౌరవించి ఆదరించేవారు. వారి పట్ల అతి శ్రద్ధ చూపేవారు. తుదకు ఈ విషయము స్త్రీలలో గుసగులాడేది. క్రీ.శ. 1896 సమీపపు విషయము నేను లాహోర్‌లో ఉద్యోగునిగా నున్నప్పుడు లాహోర్‌లోని ఒక గౌరవనీయ కుటుంబము వచ్చెను. వారిలో కొందరు బైఅత్ చేసి అందరు మంచి భావనతోనే తిరిగి పోయిరి. తిరుగు ప్రయాణములో ఈ కుటుంబపు ఒక వృద్ధురాలు ఒక సమావేశములో ఇట్లు తెలిపెను. మిర్జా తమ సతీమణికి ఎంతో సవలందింతురు. దైవికముగా ఆ సమావేశములో పాత కాలపు పద్ధతిలో నున్న ఒక సజ్జనుడైన వృద్ధుడు కూడ యుండెను. అతడిట్లనెను. ప్రతి విశ్వాసునికి ఒక ప్రాపంచిక ప్రేమికుడు కూడ యుండును. మిర్జా గారికి వారి సతీమణే ప్రాపంచిక ప్రేమికుడు కావచ్చును." (కితాబ్ సీరత్ హజ్రత్ అమ్మాజాన్)

ఆ వృద్ధ సజ్జనుడి అభిప్రాయమిది. కాని వాస్తవమేమనగా హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్‌లో నున్నటువంటి ప్రత్యేకతలు, విశిష్టతల వల్లనే వారికీ గౌరవము లభించేది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనల గురించి వారి విశ్వాసము ఎట్లుండెననుది హజ్రత్ అమ్మాజాన్ జీవితములోని మరో కోణము. సర్వ ప్రకటనలలో హుజూర్‌ను సత్యవంతునిగా వారు విశ్వసించేవారనుటలో ఎలాంటి సందేహము లేదు. దీనికి ఒక ప్రత్యక్ష ఉదాహరణ ఇట్లు గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్‌తో తెలుసుకొని ముహమ్మదీ బేగం గురించి భవిష్యవాణి చేసిరి. అప్పుడు హజ్రత్ అమ్మాజాన్ విడిగా ఎంతో దుఃఖము, దైవభక్తితో ఓ దేవుడా! నీవు ఈ భవిష్యవాణిని తన అనుగ్రహము, తన శక్తితో పూర్తి చేయమని దుఆ చేయుచున్నట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక రోజు చూచిరి. వారు దుఆ ముగించుకున్న తర్వాత నీవు ఇలా ఎందుకు దేఆ చేయుచుంటివని అడిగిరి. దీని ఫలితముగా నీకు సవితి వచ్చును. హజ్రత్ అమ్మాజాన్ నిస్సంకోచముగా ఇట్లనిరి. ఏది ఏమైనా నాకు నా గురించి కలత లేదు. దేవుని నోటి మాట, భవిష్యవాణి పూర్తి అగుటలోనే నా సంతోషము. శ్రోతలారా! ఆలోచించండి! గమనించండి! తన స్వంత సంతోషము, స్వంత విశ్రాంతిని త్యాగము చేసి కేవలం అల్లాహ్ ప్రీతిని పొందుటకు ప్రయత్నించుచున్నారు. ఇది ఎంత గొప్ప స్థాయి విశ్వాసము, ఎంత గొప్ప ప్రవర్తన బహిర్గత, ఎంత నిష్ఠాపరత స్థాయి.

హజ్రత్ అమ్మాజాన్ సహనము, దైవ అభీష్టము మేరకు రాజి పడుట కూడ ప్రతి ఒక్కరికి లభించని ఒక గొప్ప స్థాయి కలిగియుండిరి. అల్లాహ్ వారికి పది మంది సంతానమును కలిగించెను. భవిష్యవాణి ప్రకారము ఐదుగురిని బాల్యములోనే అల్లాహ్ తన వద్దకు తిరిగి పిలుచుకొనెను. ఐదుగురికి ఈ కాంతుల బీజమునకు సుదీర్ఘ ఆయువు ప్రసాదించెను. రాకుమారుడు ప్రథమ బషీర్ మరణ సందర్భమున బాలుడు ఇక బ్రతకలేదని నిర్ధారణకు వచ్చిరి. నేను నా నమాజ్ ఎందుకు ఖజా చేసుకోవలెనని వారని, ప్రక్షాళనము చేసుకొని నమాజ్ మొదలు పెట్టిరి. తృప్తిగా నమాజ్ చదివిన తర్వాత బాలుని స్థితి ఎట్లున్నదని వారడగగా బాలుడు మృతి చెందినాడని తెలిసెను. వారి నోట انا للہ وانا الیہ راجعون- మాత్రమే వెలువడెను.

(8వ పేజిలో చదువుము.)

# జుమా ప్రసంగము

వార్షిక సభ ప్రాముఖ్యతేమిటి?. వార్షిక సభ ఆరంభమైన నాటి నుండి సుమారుగా 125 సంవత్సరాలుగా మనము ఈ వార్షిక సభలను గూర్చి వింటూనే ఉన్నాము. జల్సా సాలాన ఉద్దేశమును గూర్చి తెల్పుచూ హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ సభ ఏదో ప్రాపంచిక జాతర కాదు. ఏదేని ప్రాపంచిక ఉద్దేశము కొరకు లేదా సంఖ్య ప్రదర్శన లేదా ప్రాపంచిక పలుకుబడి కొరకు ఇక్కడ సమావేశం కావడం లేదు. ఇక్కడికి వచ్చేవారు, ఇక్కడ ఏకమైయ్యేవారు కేవలం అల్లాహ్ ప్రీతి కొరకు మాత్రమే రావలెను. ఫలితముగా తమ విద్యా, ఆధ్యాత్మిక దాహంను తీర్చుకొను వారు, తమ విద్య, ఆధ్యాత్మికతను పెంపొందించుకొనుటకు, మరియు అల్లాహ్ దాసుల హక్కులను గూర్చి తెలుసుకునే వారు వారి హక్కులను చెల్లించుటకు ప్రయత్నించవలెను.

మరల వారు జమాఅత్ సభ్యులనుద్దేశించి ఇట్లనిరి. "నిష్టాపరతను కలిగియుండుము. నిష్టాపరతయే సర్వమునకు మూలాధారం. నిష్టాపరత అనగా అన్ని రకాల చిన్న చిన్న పాపముల నుండి దూరముండుట." మరల ఇట్లనిరి. "దుష్టత్వ అనుమానమున్న విషయమును కూడ వీడుటను నిష్టాపరతయే అందురు."

అదే విధముగా నేను మీకు తెల్పు ఇతర అంశాలు కూడ వాటిని ఆచరించినప్పుడే, హృదయాలలో దైవభీతిని, నిష్టాపరతను ఏర్పర్చుకున్నప్పుడే, జల్సాలో పాల్గొను లక్ష్యమును పూర్తి చేయాలనే బలమైన కోరిక ఉన్నప్పుడే వాటికి ప్రాముఖ్యత చేకూరును. జల్సా ప్రాముఖ్యతను గూర్చి తెల్పుచూ హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా పాల్గొను ప్రతి ఒక్కరిలో ఒక ప్రత్యేక మార్పు కనిపించాలి. అనగా దైవజ్ఞానం పట్ల అవగాహన ఏర్పడిన తరువాత వారి వారి హృదయాలలో మృదు స్వభావం ఏర్పడాలి. ఇతరుల కొరకు సున్నితతత్వం అలవర్చుకోవాలి. పరస్పర ప్రేమాభిమానలు ఏర్పడాలి. సోదరభావం పెంపొందాలి. వినయ, విధేయతలు, నిజాయితిల ఉన్నత ప్రామాణికములు కల్గి ఉండాలి.

కావున అన్నింటికన్న ముఖ్యమైన విషయం, ప్రతి సేవకులు ఆచరించదగిన విషయం ఏమిటనగా వారి గుణగణాలు ఉన్నతముగా ఉ ండవలెను. ఇది ఎంతటి తేలికైన వ్యాపారం. కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు తమ నోటిని అదుపులో ఉంచుకొనువారికి, ముఖములో చిరునవ్వు చిందించువారికి అల్లాహ్ తాలా ఎంతగా అనుగ్రహిస్తున్నాడో చూడండి. ఒకవేళ ఎవరికైన డ్యూటి ఒత్తిడి వలన లేదా ఫలాన వ్యక్తి యొక్క తప్పుడు నడవడిక వలన, మరో వ్యక్తి చెడు పనుల వలన కోపం వచ్చినచో అట్టివారు మన ప్రియతమ విధేయతార్హులైన హ్జ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును గుర్తుంచుకోవాలి.

మరల వారు అతిథులకు సేవలందించు వారికి సాధారణ సూచనలిచ్చుచు ఇట్లనిరి. " చూడండి!. చాలా మంది అతిథులు వచ్చారు, వారిలో కొందరు మీకు తెలిసినవారున్నారు, మరి కొందరు తెలియని వారు గలరు. కనుక అందరు గొప్పవారని భావించి, అందరికి మర్యాదగా ఆతిథ్యం చేయగలరు."

భోజన విషయంలో ఏదేని లోటుపాట్లు ఉన్నచో సహనం పాటించగలరు. వాస్తవానికి మీరు ఆధ్యాత్మిక విందు కోసం ఇక్కడికి వచ్చారు. కావున దానిని అస్వాదించుటకే అధిక ప్రాధాన్యతను చూపగలరు. అదే విధముగా బజారులకు వాటి సమయాలలోనే వెళ్ళవలెను. నాకు తెలసినంత వరకు క్రమశిక్షణ విభాగము వారు జల్సా సమయం పూర్తి అయిన తరువాతయే బజారులను తెరుచెదరు.

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హ్జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 07 సెప్టెంబర్ 2018 ( 07 తబూఖ్ 1397 హి.ష) తేదీన బైఅతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

నేటి నుండి అహ్మదియ్య జమాఅత్ జర్మని వార్షిక సభ మొదలుగుచున్నది. అల్ హందులిల్లాహ్. మరో వార్షిక సభలో పాల్గొను అవకాశమును అల్లాహ్ తాలా మనకు అందిస్తున్నాడు.

వార్షిక సభ ప్రాముఖ్యతేమిటి?. వార్షిక సభ ఆరంభమైన నాటి నుండి సుమారుగా 125 సంవత్సరాలుగా మనము ఈ వార్షిక సభలను గూర్చి వింటూనే ఉన్నాము. జల్సా సాలాన ఉద్దేశమును గూర్చి తెల్పుచూ హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ సభ ఏదో ప్రాపంచిక జాతర కాదు. ఏదేని ప్రాపంచిక ఉద్దేశము కొరకు లేదా సంఖ్య ప్రదర్శన లేదా ప్రాపంచిక పలుకుబడి కొరకు ఇక్కడ సమావేశం కావడం లేదు. (షహాదతుల్ ఖుర్ఆన్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 395) ఇక్కడికి వచ్చేవారు, ఇక్కడ ఏకమైయ్యేవారు కేవలం అల్లాహ్ ప్రీతి కొరకు మాత్రమే రావలెను. ఫలితముగా తమ విద్యా, ఆధ్యాత్మిక దాహంను తీర్చుకొను వారు, తమ విద్య, ఆధ్యాత్మికతను పెంపొందించుకొనుటకు, మరియు అల్లాహ్ దాసుల హక్కులను గూర్చి తెలుసుకునే వారు వారి హక్కులను చెల్లించుటకు ప్రయత్నించవలెను.

సభలో పాల్గొనుటకు వచ్చు వారిలో కొందరు కేవలం మిత్రులను కలుసుకొనుటకు మరియు కొన్ని ముచ్చట్లు మాట్లాడుకోవడం కోసం తప్ప మరేమియును పొందడం లేరని నేను చాలా విచారముతో తెల్పుచున్నాను. ఇలాంటి వారు కొన్ని సమస్యలకు కూడ కారకులవుతారు. నవయువకులు, పిల్లలు తప్పుదారి పట్టుటకు కూడ కారకులవుతారు. కొందరు అతి నీచమైన పనులు కూగ చేస్తారు. తమను ఎవరు చూడడం లేదని భావిస్తుంటారు. అల్లాహ్ తాలా మనలను ఎల్లప్పుడు చూస్తున్నాడని మనము గుర్తుంచుకోవాలి.

ఇచట నేను చెప్పదలిచిన మొదటి విషయమేమనగా ఇది పూర్తిగా ఆధ్యాత్మిక సభ అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. మనము నిష్టాపరతలో ముందడుగు వేయుటకు, అల్లాహ్ తాలాతో సంబంధము ఏర్పర్చుకొనుటకు, ఇందులో ప్రగతి చెందుటకు ఈ సభ నిర్వహించబడును. కొందరు అతిథియేతరుల ముందు మన బలహీనతలు కప్పిపుచ్చబడుతాయి. వారి ముందు కొన్ని జాగ్రతలు కూడ తీసుకోవడం జరుగుతుంది. కొన్ని తప్పుల వలన జమాఅత్‌కు తలవంపులు రాకూడదని మరి కొన్నింటిని అల్లాహ్ తాలా కూడ కప్పిపుచ్చును. మొత్తానికి నేను ఈ రోజు మీకు జల్సా యొక్క ఉద్దేశములు ఏమిటనే విషయమును గూర్చి తెల్పుచున్నాను. సభ ఆ లక్ష్యము, ఉద్దేశము నిష్టాపరతయే అని హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలిపిరి.

జల్సాలో పాల్గొనువారికి హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

జల్సా ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను గూర్చి తెల్పుచు ఇట్లనిరి. " వారిలో దైవభీతి ఏర్పడవలెను. కఠోర దీక్ష, ధార్మికత, దైవపరిజ్ఞానం, నిష్క్రమణలు, మృదుత్వం, పరస్పర అనురాగాలు, సోదరభావం మొదలగు వాటిలో ఇతరులకు ఉదాహరణగా నిలువలెను. విధేయత, విజ్ఞత, మార్గదర్శకత్వం వారిలో జనించవలెను."

(షహాదతుల్ ఖుర్‌ఆన్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 394)

మరల వారు జమాఅత్ సభ్యులనుద్దేశించి ఇట్లనిరి. "నిష్టాపరతను కలిగియుండుము. నిష్టాపరతయే సర్వమునకు మూలాధారం. నిష్టాపరత అనగా అన్ని రకాల చిన్న చిన్న పాపముల నుండి దూరముండుట." మరల ఇట్లనిరి. "దుష్టత్వ అనుమానమున్న విషయమును కూడ వీడుటను నిష్టాపరతయే అందురు." (మల్ఫూజాత్ సంపుటి 2, పుట 321 ఎడిషన్ 1985)

కావున నేడు అన్ని రకాల చిన్న చిన్న పాపముల నుండి దూరముండుటకు ప్రయత్నిస్తున్నారా? దుష్టత్వ అనుమానమున్న విషయముల నుండి తప్పించుకొనుటకు ప్రయత్నిస్తున్నారా? ఇప్పుడు ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఈ విషయములో ప్రతి ఒక్కరు పరిశీలన చేసుకొని, ప్రతి ఒక్కరు అందుకు అనుగుణముగా నడుచుకున్నచో, పరిశీలన చేసుకున్న తరువాత నిశ్చయముగా మనము అనుసరించుచున్నామని గ్రహించినచో అప్పుడు మనము జల్సాలో పాల్గొను ఉద్దేశమును మనము పూర్తి చేసినవారమగుదుము. లేదా పూర్తి చేయుటకు ప్రయత్నిస్తున్న వారమగుదుము. అలా కానిచో కేవలం ఉపన్యాసములను ఆలకించడం, తాత్కాలిక ఉద్రేకమును ప్రదర్శించుట, నినాదాలు చేయుట ఎలాంటి ప్రయోజనమును చేకూర్చలేవు. కొందరు నినాదాలు చేస్తుంటారు, కాని వారి ముఖములను వారి ప్రభావములను, వారి నవ్వులను చూసినచో వారి హృదయంలో ఎలాంటి భావంలేదని, కేవలం నామమాత్రముగానే నినాదాలు చేస్తున్నారనే విషయం అర్థమవుతుంది. గతంలో ఇలాంటి చేష్టలు కనుచూపుల దాటి నుండి దాగి ఉండేవి. కాని నేడు కెమెరా కన్నులు వాస్తవాన్ని తెలియకుండా, వారి స్థితులను వ్యక్తపర్చకుండా దాచలేవు. పైగా ఇవి శాశ్వతముగా భద్రపర్చబడేవి. గతంలో ఈ కార్యక్రమాలను కేవలం ఎం.టి.ఏ ద్వారనే ప్రసారం చేసేవారు. కాని నేడు ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వార కూడ ప్రసారం చేయబడుచున్నవి. అందులో కూడ ముఖ కవళికలు కనిపించును. ఎవరి ముఖములు ఏ భావాలను కల్గి ఉన్నవి అనే విషయాలు వీటి ద్వారా తెలియును.

మానవుని మరొక అంతర్గత స్థితిగతుల ప్రామాణికమును, నిష్టాపరతను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. " మానవునిపై విషము లేదా ఔషధ ప్రభావం ఏ విధముగా వెంటనే శరీరంపై పడునో అదే విధముగా నిష్టాపరునిపై నిష్టాపరత ప్రభావం ఇహలోకములోనే ప్రారంభమగును. ఇది కూడ అప్పుగా కాదు, నగదుగా" మానవుడు విషంను త్రాగినచో లేదా మరేదేని ఔషదమును సేవించినచో దాని ప్రభావం మానవునిపై వెంటనే చూపును. కొన్ని సందర్భాలలో చాలా వేగంగా చూపును. మరల ఇట్లనిరి. "అదే విధముగా నిష్టాపరత కూడ ప్రభావం చూపును." (మల్ఫూజాత్ సంపుటి 2, పుట 324 ఎడిషన్ 1985) ఈ ప్రామాణికమును వారు తెల్పిరి. మానవుడు నిష్టాపరతను అనుసరించినను దాని ప్రభావం బహిర్గతం కాకపోవడమనేది అసాధ్యం. నిష్టాపరతను అనుసరించేవారు ఏనాడు చెడు దరికి చేరడు. వారి ఆలోచనలు కూడ పవిత్రముగా ఉండును. ఈ విధముగా ప్రతి ఒక్కరు తమను తాము పరిశీలించుకోవలెను.

వారు మరొక సందర్భములో ఈ విధముగా తెల్పిరి. "నేను మీకు ఈ విషయాలను పదే పదే ఎందుకు తెల్పుచున్నాననగా ప్రపంచము నుండి అదృశ్యమైన నిజమైన జ్ఞానమును మరల ఈ జమాఅత్ ద్వారా స్థిరపర్చాలని కోరుకుంటున్నాడు. " ప్రపంచములో దైవజ్ఞానం కనుమరుగైనది. ప్రాపంచికత ఆధిపత్యం చెలాయిస్తున్నది. అల్లాహ్ పట్ల శ్రద్ధ మందగిస్తున్నది. ధార్మికమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చెదని నినాదాలు, వాగ్దానాలు చేస్తుంటారు. కాని అనేక సందర్భాలలో ప్రపంచమే ఆధిక్యతను సంతరించుకొని ఉంటుంది. ధర్మము వెనుకంజలో ఉంటుంది. మరల ఇట్లనిరి. " నేటి కాలంలో కనుమరుగైన ఆ నిజమైన నిష్టాపరత, పవిత్రతను మరల స్థిరపరచాలి." (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 277, ఎడిషన్ 1985) జమాఅత్‌ను స్థాపించుటకు గల ముఖ్యోద్దేశమేమిటి?. ఈ ప్రపంచములో కనుమరుగైన నిష్టాపరత, పవిత్రతను మరల స్థాపించుటయే. కావున అల్లాహ్ తాలా ఆదేశాను సారం నిష్టాపరతను, పవిత్రతను అలవర్చుకొనుటకు ప్రయత్నించువారే సఫలీకృతులగుదురు. అలాంటే వారే హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారి దృష్టిలో నిజమైన అహ్మదీయులు. అలాంటి వారే ఇలాంటి వార్షిక సభల లక్ష్యమును పూర్తి చేసినవారగుదురు.

అదే విధముగా నేను మీకు తెల్పు ఇతర అంశాలు కూడ వాటిని ఆచరించినప్పుడే, హృదయాలలో దైవభీతిని, నిష్టాపరతను ఏర్పర్చుకున్నప్పుడే, జల్సాలో పాల్గొను లక్ష్యమును పూర్తి చేయాలనే బలమైన కోరిక ఉన్నప్పుడే వాటికి ప్రాముఖ్యత చేకూరును. జల్సా ప్రాముఖ్యతను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా పాల్గొను ప్రతి ఒక్కరిలో ఒక ప్రత్యేక మార్పు కనిపించాలి. అనగా దైవజ్ఞానం పట్ల అవగాహన ఏర్పడిన తరువాత వారి వారి హృదయాలలో మృదు స్వభావం ఏర్పడాలి. ఇతరుల కొరకు సున్నితతత్వం అలవర్చుకోవాలి. పరస్పర ప్రేమాభిమానలు ఏర్పడాలి. సోదరభావం పెంపొందాలి. వినయ, విధేయతలు, నిజాయితిల ఉన్నత ప్రామాణికములు కల్గి ఉండాలి.

జల్సాలో పాల్గొనువారిలో ఇరు స్వభావములు గలవారు ఉందురు. లేదా రెండు రకాల ప్రజలు ఉందురు. మన జల్సాలలో పాల్గొనువారిని ఈ విధముగా విభజించలేము. కాని జల్సా నిర్వాహణ కార్యక్రమాలను చేపట్టు వారు ఒక వర్గం కాగా, జల్సాలో పాల్గొనుటకు విచ్చేయు అతిథులను మరొక వర్గీయులుగా చెప్పుకోవచ్చును. మొత్తానికి వీరు రెండు రకాలకు చెందినవారు. ఈ రెండు రకాల వారిలో ఈ విశిష్టతలు ఏర్పడాలి. డ్యూటీలు చేయువారు, సేవకులు, సేవలందించు వారు, జల్సాలో పాల్గొనువారు కూడ ఈ విశిష్టతలను ఏర్పర్చుకోవాలి. ఇరు పక్షాల వారు ఈ ప్రామాణికమును పరీక్షించి చూసుకోవలెను. అతిథులు మరియు ఆతిథ్యం ఇచ్చేవారు. ఈ ఇరువురిలో నిష్టాపరత ఉన్నట్లయితే ఈ విశిష్టతలు జనించును. డ్యూటీలు చేయువారు బహుశా మేము డ్యూటీలు చేస్తున్నాము. మేము స్వచ్ఛందముగా సేవలందిస్తున్నాము. ఈ విధముగా మేము చాలా పెద్ద లక్ష్యమును పొందినామని లేదా దేవున్ని సంతోషపర్చామని భావించవచ్చును. ఒకవేళ ప్రీతిని పొందినవారే అయినచో వారు తప్పకుండా ఈ విషయాలను పాటించిన వారగుదురు. అదే విధముగా అతిథులు కూడ మేము చాలా దూరం ప్రాంతాల నుండి ప్రయాణం చేసి వచ్చాము. కావున ఈ విధముగా మేము అల్లాహ్‌ను సంతోష పర్చామని భావించవచ్చును. వారు ఎప్పుడు సంతోషపరుచెదరనగా వారు దైవజ్ఞానంను పొంది, దేవుని దాసుల హక్కులను చెల్లించుటకు ప్రత్యేక శ్రద్ధ కనబర్చినప్పుడు అది సాధ్యమగును.

అన్నింటికన్న ముందు నేను సేవకులకు,ఆతిథ్యమిచ్చు వారికి తెలియజేయునదేమనగా మీలో ఈ విశిష్టతలను తప్పకుండా ఏర్పర్చుకోగలరు. మీ ఉద్రేకములను అదుపులో ఉంచుకొనుము. అన్ని వేళల అతిథుల పట్ల శ్రద్ధ చూపవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా సున్నితమైన సంభాషణలను

అలవర్చుకోవలెను. నిర్వాహకులు, సేవకుల ప్రాథమిక బాధ్యత ఏమనగా, అందరు సున్నితముగా సంభాషించవలెను. నిర్వాహకుల, సేవకుల ప్రాథమిక బాధ్యత ఏమనగా వారు ముందుగా విధేయతను అలవర్చుకోవాలి. ఎలాంటి పరిస్థితులు ఎదురైనను అతిథుల పట్ల శ్రద్ధ చూపవలెను. అందరు సుతి మెత్తగా సంభాషించుకోవలెను.

సేవలందించు వారి మధ్యలో గల పరస్పర సంబంధాలు కూడ ప్రేమాభిమానాలతో, సోదరభావంతో నిండి ఉండవలెను. అతిథులతో, ఇతర సేవకులతో వ్యవహరించునప్పుడు ఈ విషయాన్ని దృష్టియందుంచుకోవాలి. నిర్వాహకులు, సేవకులు కలసి మెలసి పని చేయుచున్నప్పుడు ఒకవేళ పరస్పరం కోపంను ప్రదర్శించుకున్నచో అతిథులు, అది కూడ ముస్లిమేతర అతిథులు ఎవరైతే అహ్మదీయుల జల్సాలో ప్రతి ఒక్కరు ప్రేమానురాగాలతో, సోదరభావంతో వ్యవహరించెదరు, ఏ విధముగా కూడ కోపాన్ని ప్రదర్శించరని భావించుకొని వచ్చువారు ఇలాంటి చేష్టలను చూసినచో, ఇద్దరు వ్యక్తులు గట్టిగా మాట్లాడుకోవడం, అరుచుకోవడం చేసినచో, ఇలాంటి ఉపద్రవములను చూసినచో వారిపై చెడు ప్రభావం పడుతుంది. సేవకులు గుర్తుంచుకోవలసిన మరో ముఖ్య విషయమేమేనగా సేవకులు తమను తాము కొన్ని రోజుల కోసం సేవలందించుటకు అంకితం చేసుకున్నచో , వారు చేయు సేవలు కూడ చాలా ప్రాముఖ్యతను కల్గి ఉన్నది. మరియు హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవచేయడం. ఇలాంటి సమయంలో అందరు తమ వ్యవహార శైలిని చక్కగా చూసుకోగలరు. అతిథులకు ఎలాంటి ఇబ్బంది కలుగకూడదు. సేవకులు కూడ పరస్పరం ఏ విధమైన ఘర్షణలకు దిగకూడదు. జల్సా మనకు ఇచ్చు శిక్షణ ఏమిటనగా నిర్వాహకులు, సేవకులు తమ ఉద్రేకములను అదుపులో పెట్టుకోవలెను. పార్కింగ్ సమయంలో గాని, ట్రాఫిక్‌ను అదుపు చేయడంలోగాని వంటలు చేయువారు గానిపరిశుభ్రతను పాటించువారు గాని ఇలా అన్ని శాఖలలో పని చేయువారు నిర్వాహకులైనను , సేవకులైనను ఈ జల్సా రోజులలో ఉత్తమ లక్షణాలను ప్రదర్శించాలి. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలిపెను. ఖూలు లిన్నాసి హుస్నా. ( బఖ్రాహ్: 84) అనగా ప్రజలతో సున్నితముగా సంభాషించుము. ఈ విషయాన్ని అల్లాహ్ తాలా గుణగణాల ప్రామాణికం కొరకు నిర్ణయించడం జరిగింది. ఒక విశ్వాసి ఎల్లప్పుడు ఉన్నత లక్షణాలనే ప్రదర్శించును. కాని ఈ ప్రత్యేక పరిస్థితులలో అది కూడ స్వయముగా వారే జల్సాలో పాల్గొనే అతిథుల సేవ కొరకు తమను తాము అంకితం చేసుకున్నప్పుడు. ఆ అతిథులు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులు. పైగా వారందరు తమ విజ్ఞాన, ధార్మిక బోధనలను పెంపొందించుకొనుటకు వచ్చినవారు. వారికి ఆచారణాత్మకమైన ఉదాహరణను సేవకులు తమ నడవడిక ద్వారా అందించాలి. ఈ విధముగా ఇక్కడ సేవలందించువారు, రెండు రెట్ల పుణ్యఫలాలకు వారసులగుదురు. ఒకటి జల్సాలో అతిథులకు సేవలు చేయుటకు తమను తాము అంకితం చేసుకొని, రెండవది ఉన్నతమైన గుణగణాలను ప్రదర్శించి ఇతరుల క్రమశిక్షణకు కారకులు కావడం వలన. మరియు జల్సాలో పాల్గొను వారు కూడ ఉన్నత విలువలను పాటించాలని ఇతరులలో కూడ ఆ భావాలను కల్పించడం వలన.ఒకవేళ ఎవరైన తప్పుడు విధానంతో గాని, లేదా కఠినముగా గాని వ్యవహరించినచో, తప్పుగా వ్యవహరించువారు సేవకులు సున్నితముగా సమాధానమిస్తున్నారని గ్రహించెదరు. అప్పుడు అట్టి ఆచరణాత్మక నడవడిక ద్వారా ఎదుటి వారిలో వారి తప్పుడు నడవడిక భావన ఏర్పడును. ఫలితముగా వారిలో ఉత్తమ లక్షణాలు ఏర్పడును. ఆతిథ్యమిచ్చు వారిలో సున్నితముగా నడుచుకొనుటను మించి మరే అంశం కూడ అంత ప్రాధాన్యతను కల్గి ఉండదని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి. (సునన్ అబి దావూద్, కితాబుల్ అదబ్, బాబ్ ఫి హుస్నే ఎక్లాక్, హదీస్ 4799) సరిచూడుము, త్రాసులో వేసి తూకంను చూడుము. ఉత్తమ లక్షణాల బరువు అధికముగా ఉండును. ఎందుకనగా ఈ ఉత్తమ లక్షణాలే ప్రపంచములోని అన్ని రకాల అల్లరులను, అలజడులను దూరం చేయగలవు. ఈ ఉత్తమ లక్షణాలే అల్లాహ్ తాలా మరియు అతని దాసుల హక్కులను నెరవేర్చునట్లు చేయును. కొన్ని సందర్భాలలో దేవుని హక్కులను, దేవుని దాసుల హక్కులను చెల్లించిన దానికన్న ఎక్కువ బరువుగా ఉండునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిరి. (మల్ఫూజాత్ సంపుటి 10, పుట 290, ఎడిషన్ 1985)

మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పిరి. ఉత్తమ లక్షణాల వలన మానవ ఉద్రేకములు అదుపులో ఉండును. సహనంను ప్రదర్శించగలరు. ఇతరులు దూషించుచున్నను వారితో ఉత్తమముగా వ్యవహరించవలెననే ప్రోత్సాహం కలుగును. మానవునిలో అనేక ఇతర పాపములు గలవు. ఈ ఉత్తమ లక్షణాలే ఆయా పాపముల క్షమాపణకు కారణమగును.

కావున అన్నింటికన్న ముఖ్యమైన విషయం, ప్రతి సేవకులు ఆచరించదగిన విషయం ఏమిటనగా వారి గుణగణాలు ఉన్నతముగా ఉండవలెను. ఇది ఎంతటి తేలికైన వ్యాపారం. కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు తమ నోటిని అదుపులో ఉంచుకొనువారికి, ముఖములో చిరునవ్వు చిందించువారికి అల్లాహ్ తాలా ఎంతగా అనుగ్రహిస్తున్నాడో చూడండి. ఒకవేళ ఎవరికైన డ్యూటి ఒత్తిడి వలన లేదా ఫలాన వ్యక్తి యొక్క తప్పుడు నడవడిక వలన, మరో వ్యక్తి చెడు పనుల వలన కోపం వచ్చినచో అట్టివారు మన ప్రియతమ విధేయతార్హులైన హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును గుర్తుంచుకోవాలి. వారిని గూర్చి అల్లాహ్ తాలా స్వయముగా ఈ విధముగా తెల్పిరి. వారే మీకు ఉత్తమ ఆదర్శవంతులు. వారికి కలుగని బాధ ఏముండెను. వారు భరించని ఇబ్బంది అంటూ ఏదైన గలదా?. ఎలాంటి అటంకములు వారికి ఏర్పర్చలేదు. మానవుని దృష్టిలో కదులాడే బాధలు, ఇబ్బందులు, కఠిన పరిస్థితులు ఎన్నో గలవో అంతకు ఎన్నో రెట్లు అధికమైన బాధలు, కష్టాలు, ఇబ్బందులను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదుర్కొన్నారు, వాటిని భరించారు. అయినా కూడ అనుచరులు వారి (స)ని గూర్చి ఈ విధముగా తెల్పినారు. మేము నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను మించి చిరునవ్వు చిందించు ముఖమును ఎక్కడా చూడలేదు. (సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, బాబ్ ఖౌలు ఇబ్నే జజా, హదీస్ 3641) వారిని మించి చిరునవ్వు చిందించు వారిని మేము ఎక్కడా చూడలేదని, చిరునవ్వు ఎల్లప్పుడు వారి (స) ముఖముపై కనిపించునని అనుచరులు సాక్ష్యమిచ్చారు. ఇది మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శం.

మరల హుజూర్ (స) ఇట్లు తెల్పిరి. ఏ వ్యక్తి అయితే మృదుత్వంను వీడిపోవునే అతడు శుభములన్నింటిని నుండి దూరమగును. ఈ విషయాన్ని తెల్పి వారు(స) మనలను హెచ్చరించిరి. (సునన్ తిర్మిజి, అబువాబుల్ బిర్రు, వస్సల్వాత్, హదీస్ 2013) ఒకవేళ నీలో సున్నితత్వం లేనిచో నీవు శుభముల నుండి దూరం చేయబడుదువు. ఈ హెచ్చరిక సేవకులకు, అతిథులకు అందరికి వర్తించును. చాలా మంది పరస్పరం తగాదపడుతుంటారు. ఫలితముగా వారు అన్ని రకాల శుభముల నుండి దూరం కాబడుతారు. కావున అల్లాహ్ తాలా ఒక సంవత్సరము తరువాత మరల మీకు అవకాశంను కల్పించినందున ఈ అవకాశంను సద్వినియోగం చేసుకుంటూ అందరూ, ప్రత్యేకించి సేవకులు ఉత్తమ లక్షణాలను ప్రామాణికమును, సున్నితత్వపు ప్రామాణికమును పెంచుకొంటూ తమ ముఖములో ఎల్లప్పుడు సంతోషమును, చిరునవ్వును చిందుంచుకునేలా

చూసుకోవాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులతో మర్యాదగా నడుచుకోవాలని మనకు చేసిన హితోపదేశంను సేవకులందరు ఎల్లప్పుడు తమదృష్టి యందుంచుకోవాలి. వారిట్లనిరి. " అతిథి మనస్సు అద్దమును పోలియుండును. చిన్న కుదుపుతో అది పగిలిపోవును. " ( మల్ఫూజాత్ సంపుటి 5, పుట 406, ఎడిషన్ 1985)

మరల వారు అతిథులకు సేవలందించు వారికి సాధారణ సూచనలిచ్చుచు ఇట్లనిరి. " చూడండి!. చాలా మంది అతిథులు వచ్చారు, వారిలో కొందరు మీకు తెలిసినవారున్నారు, మరి కొందరు తెలియని వారు గలరు. కనుక అందరు గొప్పవారని భావించి, అందరికి మర్యాదగా ఆతిథ్యం చేయగలరు." (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 226, ఎడిషన్ 1985)

కనుక అతిథుల ఆతిథ్యంలో ఎలాంటి తారతమ్యాలు కనిపించకూడదు. తెలిసిన వారికి చక్కగా సేవలు చేస్తూ, తెలియని వారిని సరిగా పట్టించుకోకపోవడం లేదా వారిని చూసి ముఖము తిప్పుకోవడం సబబు కాదు.

ఈ సంవత్సరము ఆఫ్రికా నుండి మరియు ఇతర దేశాల నుండి కూడ చాలా మంది అతిథులు జల్సాలో పాల్గొనుటకు వచ్చారు. గతంలో కేవలం తూర్పు యూరోపియనులు, యూరపు దేశస్తులు మాత్రమే పాల్గొనేవారు. వచ్చిన అతిథులందరు జల్సా సాలాన వాతవరణం నుండి మరియు సేవకుల ఆతిథ్య మర్యాదల నుండి మంచి జ్ఞాపకాలను, సంతోషములను తమవెంట తీసుకవెళ్ళు వారు కావాలి. ఇది ఇక్కడ సేవలందించువారి నడవడికపై ఆధారపడి యుండును. కావున ఈ విషయాలను దృష్టియందుంచుకొని కూడ తమ బాధ్యతలను నెరవేర్చుము. ప్రత్యేకించి జమాతేతర అతిథులు కూడ జల్సాలో పాల్గొంటారు. సభలో పాల్గొను ప్రతి సేవకుడు, ప్రతి అహ్మదీయుడు ఇస్లాం అందమైన బోధనలను ఆచరణాత్మకముగా ప్రదర్శించి ప్రచారమునకు కారకులు కావలెను. ఈ విధముగా ఈ జల్సాలో పాల్గొనువారందరు, ధ్యూటీలు చేయువారందరు ఒక మైన ప్రచారం చేయువారగుదురు.

పాల్గొనువారు కూడ, విధులు నిర్వహించువారు కూడతన విభాగము చాలా ముఖ్యమైనదని ప్రతి విభాగ సేవకుడు భావించవలెను. ట్రాఫిక్‌ను అదుపు చేయు విభాగము, పార్కింగ్ విభాగము, రిజిస్ట్రేషన్ విభాగము, స్కానించగ్ విభాగము లేదా వంటలు తయారు చేయు విభాగం, వంటలు వడ్డించు విభాగము, పరిశుభ్రత, పారిశుద్ధ విభాగములు, క్రమ శిక్షణ విభాగము మొ॥నవి అతిథులకు సేవలందిస్తేనే ఒక మౌన ప్రచారంను చేయుచుండును. కావున ప్రతి విభాగము వారు తమ ధ్యూటీల ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలి. క్రమశిక్షణ శాఖలో ముఖమును గంభీరముగా చూపితేనే ప్రభావం పడుతుందని భావించడం సరికాదు. యూ.కే జల్సా సందర్భముగా మహిళ జల్సా ప్రాంగణములో బాలికలు చిరునవ్వు చిందించు ముఖములతో క్రమశిక్షణను అదుపు చేసినారు. ప్రస్తుతం లజ్నాలో పాల్గొనబోవుచున్న ఆ బాలిక కూడ మమ్ములను సిగ్గుపడేలా చేసిందని కొందరు మహిళలు నాకు తెలుపడం జరిగింది. మేము ఎప్పుడు మాట్లాడుటకు ప్రయత్నించిన లేదా ఏదేని విషయంను గూర్చి చర్చించుచున్నను మౌనంను ప్రదర్శించుమనే కార్డుతో ఆ బాలిక చిరునవ్వు ముఖముతో మా ముందుకు వచ్చేది. నోటితో ఏం మాట్లాడేది కాదు. ఒకవేళ అతిథులు సంస్కరణ గల వారైనచో డ్యూటీవారు శ్రద్ధ చూపడం వలన వారు నిశ్చయముగా మౌనంను ప్రదర్శించెదరు, ఒకవేళ వారు సంస్కరణ హీనులైనచో , దుష్ట లక్షణాలు గలవారైనచో వారు మౌనంను వహించకుండా మౌనంగా ఉండాలని మాకు కూడ తెలుసునని డ్యూటీ నిర్వహించువారితోనే దురుసగా ప్రవర్తించెదరు. అలాంటి వారిని, ప్రత్యేకించి మహిళలను, యువతులను డ్యూటీ చేయు వారు ఏమి అనకుండా వారిని గూర్చి తమ బాధ్యులకు తెలియజేయగలరు. వారే స్వయముగా వారి విషయంలో తగిన చర్యలు తీసుకొంటారు. అంతేగాని బాలబాలికలు పెద్ద వయస్సు గలవారితో వాగ్వివాదం చేయడం సరికాదు.

అదే విధముగా భోజనం వడ్డించు విషయంలో తగు జాగ్రతలు తీసుకొనుము. ఎవరైన సమయం దాటిన తరువాత వచ్చినను వారికి భోజనం వడ్డించు ఏర్పాట్లు ఉండాలి. బహుశా ఏదేని తప్పని పరిస్థితి వలన అలా రావచ్చును. లేదా అనారోగ్యం వలన గాని , పిల్లలు ఏడవడం వలన గాని వారు వచ్చినచో వారి తగిన సహకారమును అందించగలరు. ఒకవేళ వారికి సహకరించలేకపోయినచో నిశబ్దంగా, సులక్షణముగా వారికి సమాధానములు ఇవ్వగలరు. ఒకవేళ ఎవరైన కఠినత్వంను చూపినను మీరు మాత్రం మౌనంను ప్రదర్శించగలరు.

అదే విధముగా స్త్రీ పురుషుల స్నానపు గదలలో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు చూస్తూనే ఉండాలి.

ఈ విషయాల వైపు నేను నిన్న సేవకులకు సూచనలు ఇచ్చినప్పుడు కూడ శ్రద్ధ చూపాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశించిన మేరకు ప్రతి ఒక్కరు డ్యూటీలను చక్కగా, ఆదర్శవంతముగా నిర్వహించవలెను. సేవకులలో వినయ, విధేయతలు తప్పకుండా ఉండాలి. మనస్సులో ఇతరుల కొరకు ప్రేమానురాగాలు ఉండాలి. వారి పట్ల సదుద్దేశములు ఉండాలి. మీ డ్యూటీలో ఇవన్నియు ఉన్నప్పుడే మీరు అల్లాహ్ ప్రీతి కొరకు డ్యూటీలు నిర్వహించిన వారుదురు.

అదే విధముగా జల్సాలో పాల్గొను అతిథులు కూడ కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. నేను జుమా ప్రసంగం ప్రారంభంలోనే జల్సాలో పాల్గొనుటకు గల ఉద్దేశము కేవలం అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకోవడం, మరియు ఆ అనుబంధములో ఉన్నత ప్రమాణికమును పొందడమేనని, ఆ తరువాత అతని దాసుల హక్కులను చెల్లించుట వైపునకు శ్రద్ధ ఏర్పడాలని మీకు వివరించాను. నేను ముందుగా తెల్పినట్లు కేవలం తమలో నాష్టాపరతను పెంచుకొనుటకే అతిథులు జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించాలి. తమ విజ్ఞాన, ఆచరణాత్మక, ఆధ్యాత్మిక స్థాయిలను పెంచుకొనుటకు ప్రయత్నించాలి. ఒకవేళ ఈ లక్ష్యం ఎల్లప్పుడు వారి ముందు ఉన్నచో ఎట్టి పరిస్థితులలో ఎలాంటి ఫిర్యాదులు గాని, కోపతాపాలు గని, సేవకుల విషయంలో, నిర్వాహకుల విషయంలో చోటు చేసుకోవు. సేవలందించువారిలో అనేకులు నవయువకులు. పాఠశాలలో, కళాశాలలో విద్యాభ్యాసం చేయుచున్నవారు. మరి కొందరు చాలా ఉన్నతమైన శాఖలలో పని చేయువారు కూడ గలరు. వీరందరు కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులని భావించే వారు ఈ సేవలను చేయుచున్నారు. కావున ఈ జల్సాలో పాల్గొను వారందరు కూడ తమను తాము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు అర్హులగుటకు తగిన ప్రామాణికమును ఏర్పర్చుకోవాలి. కేవలం జల్సాలో పాల్గొన్నంత మాత్రమునే మీరు అతిథులు అనబడరు.

ఒకవేళ మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనలకు అనుగుణముగా నడుచుకోనట్లైయితే, లేదా వారి (అ) బోధనలను ఆచరించని వారైనచో మీరు జల్సాలో పాల్గొను లక్ష్యమును పూర్తి చేయువారు కాలేరు. మేము జల్సాలో పాల్గొన్నామని , మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులమని మీరు వేల సార్లు చెప్పుకున్నను ఎలాంటి ప్రయోజనం లేదు. ఎందుకనగా మీ ఆచరణలే మీరు అందుకు అర్హులు కాదని సాక్ష్యమిస్తున్నాయి.

కావున జల్సాలోపాల్గొనువారు కూడ విషయాలను గుర్తుంచుకోవాలి. వీటిని వదిలివేయకూడదు. మీరు కూడ మీ నడవడకను మార్చుకోవలని ఉంటుంది. సేవలకులకు సహాయ

సహకారములందించుము. నిసందేహముగా వీరు మీ సేవకై నియమించబడ్డారు. కాని మీరు కూడ వారితో చక్కగా వ్యవహరించాలి. ఈ యువకులు ఎంతో ఉత్సాహంతో సేవలందించుటకు ముందుకు వస్తుంటారు. వారి పట్ల అతిథులు కూడ గౌరవముగా నడుచుకోవాలి. మంచి ఉదాహరణను నెలకొల్పాలి. అంతేగాని అతిథులు వ్యవహారములను చూసి వారు రాబోవు సంవత్సరము నుండి డ్యూటీలు చేయడమే మానుకోకూడదు.

మరల జర్మనీ నుండి విచ్చేసిన అతిథులు కూడ ఈ విషయమును గుర్తుంచుకోవాలి. వారు ఒక రకముగా అతిథులు మరొక రకముగా ఆతిథ్యమిచ్చువారగుదురు. జర్మనీయేతర అతిథుల కోసం వారు కొంత వరకు త్యాగస్ఫూర్తిని ప్రదర్శించవలసి ఉంటుంది. ఎందుకనగా వారు జర్మనీలు కారు, పైగా ఇతర దేశాల నుండి వచ్చి జల్సాలో పాల్గొంటున్నారు. కావున వారు అతిథులగుదురు, మీరు ఆతిథ్యమిచ్చు వారగుదురు. అందుకే వారి కోసం జర్మనీయులైన మీరు కొంత వరకు త్యాగస్ఫూర్తిని ప్రదర్శించవలసి ఉంటుంది. కూర్చోవడానికి స్థలంను, భోజన సమయాలలో వారికి ప్రాధాన్యతనివ్వుము. లేదా ఏదేని సహాయం కావలసి ఉన్నచో వారికి ఆ సహాయంను అందించుటకు ప్రయత్నించగలరు. విభిన్న భాషల వలన కూడ కొన్ని సందర్భాలలో సహాయం కావలసి ఉంటుంది. కావున సాధ్యమైనంత వరకు సహాయము చేయగలరు. డ్యూటీ చేయువారే కాకుండా అహ్మదీయులందరు పరస్పరం సహాయ సహకారము లందించుకోవాలి. ఇదే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హితబోధాను సారం ప్రేమానురాగాలు మరియు సోదరభావంను నెలకొల్పడమనబడును.

భోజన విషయంలో ఏదేని లోటుపాట్లు ఉన్నచో సహనం పాటించగలరు. వాస్తవానికి మీరు ఆధ్యాత్మిక విందు కోసం ఇక్కడికి వచ్చారు. కావున దానిని అస్వాదించుటకే అధిక ప్రాధాన్యతను చూపగలరు. అదే విధముగా బజారులకు వాటి సమయాలలోనే వెళ్ళవలెను. నాకు తెలిసినంత వరకు క్రమశిక్షణ విభాగము వారు జల్సా సమయం పూర్తి అయిన తరువాతయే బజారులను తెరుచెదరు. కాని కొన్ని సందర్భములలో కొందరు లేదు మేము తప్పకుండా బయటికి వెళ్ళాలి అని మొండి పట్టు పడుతారు. ఒకవేళ వారికి ఆకలి వేసినచో నేను ముందుగా తెల్పినట్లు భోజనశాలలో భోజన ఏర్పాట్లు గలవు. మరల మహిళల బజారు మరియు పురుషుల బజారులు వేరు వేరుగా ఉండును. కావున అందరు జల్సా పవిత్రతను కూగ దృష్టియందుంచుకోవాలి. కేవలం జల్సా ప్రాంగణంలో ఉండి మాత్రమే జల్సా పవిత్రతను కాపాడుతామని అనుకోవడం సరికాదు. గుడారము ఏర్పాటు చేసిన ప్రాంతమంతయు జల్సా పరిదిలోకే వచ్చును. ఇవన్నియు జల్సా ప్రాంతములుగానే భావించబడును. కావున ఈ ప్రాంతాలన్నింటిలో జల్సా పవిత్రతను కాపాడుటకు ప్రయత్నించాలి. ఖూలూ లిన్నాసి హుస్నా అనే పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాను సారం నేను ముందుగా మీకు తెల్పిన విధముగా కేవలం సేవకులే కాకుండా ప్రతి అహ్మదీయుడు ఆ ఆదేశమును పాటించాలి. ప్రత్యేకించి అహ్మదీయులందరు ఈ విషయాలను తప్పకుండా ఆచరించుటకు శ్రద్ధ చూపాలి.

కనుక పవిత్ర ఖుర్ఆన్ ఆదేశానుసారం మంచి ప్రవర్తనలతో వ్యవహరించండి. పాల్గొను ప్రతి ఒక్కరి కొరకు ఈ పవిత్ర ఖుర్ఆన్ ఆదేశము గలదు. సభా కార్యక్రమాలు జరుగుచున్న సమయములలో అనివార్య ఇబ్బంది ఏర్పడినప్పుడు తప్ప సభా కార్యక్రమాలను వీడి వెళ్ళకుము.

ప్రతి ఉపన్యాసములో ప్రతి అహ్మదీయుడి కొరకు జీవితమును చక్కదిద్దు ఏదో ఒక అంశం లభించును. ఇదే విధముగా సభా సమయములలో తరువాత అటు ఇటు తిరుగుచు కూడ ఈ రోజులలో దైవ స్మరణ, దురూద్, ఇస్తిగ్ఫార్ చదువుచుండుము. ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిస్థితులను మెరుగుపర్చుటకు కూడ ఇది కారణమగును. జమాఅత్ పరిస్థితులు కూడ మెరుగుపడును. ముస్లిం సమాజము ఏ పరిస్థితులను ఎదుర్కొంటున్నదో అట్టి పరిస్థితులు మేరుగుపడుటకు కూడ దుఆలు చేయగలరు.

ఆం హజ్రత్ సల్లల్లాహుఅలైహి వసల్లం పై దురూద్ సలాం పంపుట ఇస్లాం అభివృద్ధి కొరకు దుఆ చేయుట అహ్మదీయుల ప్రథమ కర్తవ్యము. ఈ దేశములకు వచ్చి తమ ఇహలోక కోరికలను పూర్తి చేసుకొనువారు మాత్రమే కాకూడదు. ఒక పవిత్ర మార్పును తమలో పుట్టించుకొనుము. అందుకు ప్రయత్నించగలరు. దూరుద్‌తో పాటు అనుక్షణం దైవ స్మరణ చేయగలరు. ఈ సభ ఉద్దేశమును పూర్తి చేయువారిగా, దీని శుభముల నుండి భాగము పొందువారిగా చేయుటకు అల్లాహ్ తాలాతో దుఆ చేయగలరు.

అల్లాహ్ తాలా తమ పిల్లలకు, తమ జీవిత భాగస్వాములకు సదా ధర్మమును ఆచరించేవారిగా చేయుటకు, ధర్మము నుండి దూరం చేయు ప్రతి ఆపద నుండి వారిని రక్షించుటకు, సత్పథమును ఆచరించుటకు దుఆ చేయగలరు. ఈ రోజులలో ప్రత్యేకముగా అనంతరం కూడ తప్ప సామూహిక నమాజ్‌లు పాటించగలరు. ఇక్కడ బస చేయువారు ఫజర్ నమాజ్‌లో తప్పకుండా పాల్గొనగలరు. ప్రతి ఒక్కరిని అల్లాహ్ తాలా తమ ప్రీతికి అనుగుణముగా నడుచుకొనుటకు అనుగ్రహించుగాకా!. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో పాల్గొను స్ఫూర్తిని అర్థము చేసుకొని, దాని హక్కును చెల్లించుటకు అనుగ్రహించుగాకా!

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహ్సిలాం ఇట్లనిరి. మన జమాఅత్ నిష్ఠాపరతను పాటించనంత వరకు మోక్షము పొందలేదు. అల్లాహ్ తాలా రక్షించదు. మరల వారిట్లనిరి. గృహములను దైవ స్మరణలతో పూరించండి. అల్లాహ్ తాలా మిమ్ములను కరుణించుటకు దానధర్మాలు చేసి పాపముల నుండి దూరముండండి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆశయము మేరకు మనము మన జీవితమును గడుపు వారమగుదుముగాకా! సభా శుభములను పొందువారమగుదుము గాకా! సభలో పాల్గొను వారి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన దుఆల నుండి ఈ రోజులలో కూడ భాగము పొందువారమగుదుము గాకా! తరువాత కూడ వాటికి మనము వారసులమగుదుము గాకా! అల్లాహ్ తాలా మనకు సదా సత్కార్యములను అనుగ్రహించుగాకా! (ఆమీన్).





( 2వ పేజి తరువాత చదువుము.)

రాకుమారుడు ముబారక్ అహ్మద్ మరణము సందర్భమున వారి మొదటగా వెలువడినది. اناللہواناالیہراجعون. ఎలాంటి అరుపులు, కేకలు లేవు. ఎలాంటి ఫిర్యాదు లేదు. విమర్శించదగ్గ ఏ మాట వారి నోట వెలువడలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి ఈ సహనముపై ఎంతో అనందపడి, ఇట్లనిరి. "ఇందుకు నాకు చాలా సంతోషము కలిగినది". బదులుగా నేను దైవ నిర్ణయముతో రాజీ పడినాని హజ్రత్ అమ్మాజాన్ అనిరి.

వారి సహనము, రాజీతో అల్లాహ్ కూడ సంతోషపడెను. దైవవాణి ఇట్లు అందెను. "దేవుడు సంతోషపడెను". హుజూర్ వారికి ఈ దైవవాణి వినిపించినప్పుడు వారిట్లనిరి. "నాకు ఈ దైవవాణితో ఎంత ఆనందము కలిగినదనగా రెండు వేల ముబారక్ అహ్మద్‌లు మరణించినా నేను కలత చెందేదానిని కాదు".

శ్రోతలారా! ఒక తల్లి ఇంతటి దృధ విశ్వాస ఉదాహరణ చాలా అరుదుగా లభించును. తన కాలేయ ముక్కను అంపశయ్యపై వదిలి దైవారాధనలో సంతృప్తి హృదయముతో నమగ్నమయ్యెను. తన రెండు వేల పుత్రులను అల్లాహ్ ప్రీతి కొరకు త్యాగము చేయగలిగే తల్లిని అన్వేషించండి! చూడండి! ఎక్కడైనా ఉదాహరణ లభించునా ?

వారి జీవితములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరణము ఒక్క పెద్ద విషాదము. ఈ సందర్భముగా ఓపిక, సహనపు అరుదైన ఉదాహరణ చూపిరి. 26 మే 1908 తేదీన హుజూర్ పిరిస్థితి చాలా ఆందోళనకరముగా గారెను. హజ్రత్ అమ్మాజాన్ ఎంతో హృదయపూర్వకముగా దుఆలు చేయుచుండిరి. ఒక సారి సాష్టాంగములు చేసేవారు. ఒక్కో సారి అటు ఇటు నడుచు దుఆలు చేసేవారు. కాని దైవ నిర్ణయము మేరకు హుజూర్ సమయము సమీపించెను. వారు కొణ ఊపిరిగా యుండగా హజ్రత్ అమ్మాజాన్ దేవునితో ఇట్లనిరి.

"ఓ అల్లాహ్ వీరు మమ్ములను వీడుచున్నారు. నీవు మమ్ములను వీడకుము".

(కితాబ్ సీరత్ హజ్రత్ అమ్మాజాన్)

వారు పదే పదే ఈ పదములను అనేవారు. తుదకు రాత్రి 10 గంటలకు అందరిని విలపించుచుడగా వదిలి తమ యదార్థ యజమాని వద్దకు చేరుకొనిరి. వారి ప్రియమైన భర్త, వారి కిరీటము, వారి ప్రియమైన మసీహ్ శాశ్వతముగా విడిపోవుచున్న ఇటువంటి సున్నితమైన సమయమున ఎంతో సహనము, స్థిరత్వ సాటిలేని ఉదాహరణను చూపిరి. అప్పుడు వారి పరిశుద్ధ హృదయము నుండి اناللہواناالیہراجعون- పదములు మాత్రమే వెలువడెను. అక్కడ నున్నటువంటి కొందరు స్త్రీలు గట్టిగా ఏడ్వడం మొదలు పెట్టిరి. వారు వారిని గట్టిగా హెచ్చరించుచు ఇట్లనిరి. "వారు నా భర్త నేనే ఏడ్వనప్పుడు ఏడ్చుటకు మీరెవరు" కొంత సమయము తర్వాత వారు పిల్లలను తీసుకొని వారి భౌతికకాయమున్న గదిలోకి వెళ్లి ఇట్లనిరి.

"పిల్లలారా! ఇంటిని ఖాళీగా చూచి మీ తండ్రి మీ కొరకు ఏమి వదలలేదని భావించకుము. వారు మీ కొరకు ఆకాశములో దుఆల ఒక గొప్ప నిధి వదిలిపోయినారు. అది సమయానుసారము లభించుచుండును".


ప్రొ॥ ముహమ్మద్ సలీమ్

Love for All Hatred for None

9949356387
9949146660



మస్రూర్ హోటల్

టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.

నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ


హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్ విశ్వాస దృఢత్వము, దైవ నిర్ణయముపై రాజీ అగు మహా అద్భుత స్థాయి ఇది. ఇదే ఒక ముస్లిం స్త్రీ గొప్పతనము.

హజ్రత్ అమామజాన్ రజియల్లాహు అన్‌హు పుణ్యము, ధార్మికతకు ఒక ప్రధాన కోనము నమాజ్, నవాఫిల్‌లో నిమగ్నమగుట. ఐదు పూటల నమాజుల గురించి చెప్పవలసిన అవసరము లేదు. తహజ్జుద్, జుహా ప్రార్థనకు కూడ వారు ఎంతో కట్టుబడి యుండిరి. వాటిని ఎంత ఉత్సాహముతో చదివేవారనగా చూచేవారిలో కూడ ఒక అసాధారణ స్థితి ఏర్పడేది. నమాజ్‌లో మనశ్శాంతి పొందేవారు. రాకుమారులు హజ్రత్ బషీర్ అహ్మద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి.

"ఆ౦హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం جُعِلَتْ قُرَّةُ عَيْنِي فِي الصَّلٰوةِ అనగా నమాజ్‌లో నాకు ఆత్మ సంతృప్తి కలదను ఈ ప్రియమైన స్థితి హజ్రత్ అమ్మాజాన్‌కు తమ యజమానితో వారసత్వములో లభించెనని నేను పూర్తి నమ్మకముతో చెప్పగలను".

ఒక కథనమిట్లు గలదు. ఒక సారి ఒక స్త్రి తన కూతురు జన్మించిన తర్వాత తీసుకొని దుఆ, శుభము కొరకు హజ్రత్ అమ్మాజాన్ (రజి) వద్దకు వచ్చెను. ఇంకా మరికొందరు స్త్రీలు యుండిరి. ఇంతలోనే నమాజ్ సమయమయ్యెను. నమాజ్ చదువుకొనుటకు హజ్రత్ అమ్మాజాన్ (రజి) లోపలికి వెళ్లిపోయిరి. వారు నమాజ్ చదువుకొని బయటికి వచ్చి అమ్మాయిలారా మీరు నమాజ్ చేసుకున్నారా! అని అడిగిరి. స్త్రీలు ఇట్లనిరి. పిల్లలు మూత్ర విసర్జన చేసినారు కావచ్చు. కనుక స్వగృహములకు చేరుకొని చేసుకొనెదమని అనిరి. బదులుగా హజ్రత్ అమ్మాజాన్ (రజి) ఇట్లనిరి. పిల్లల సాకుతో నమాజులను వృధా చేసుకోకము. ఈ విధముగా పిల్లలు దైవ ప్రకోపమునకు గురగుదురు. పిల్లలు దైవ కానుకలైదురు.

హజ్రత్ అమ్మాజాన్ (రజి) కు దుఆలో కూడ ఎంతో ఆసక్తి యుండెను. తమ సంతానము, సమీప బంధుమిత్రులు, తమ సంతానముగా భావించే ప్రియమైన తమ జమాఅత్ మొత్తము కొరకు ఎంతో హృదయపూర్వకముగా దుఆ చేసేవారు. ఇస్లాం, అహ్మదియ్యత్ అభివృద్ధి కొరకు వారి హృదయములో అత్యంత ఉత్సాహము యుండెడిది. తమ దుఆలలో లన్నిటి కంటే ఎక్కువ వారి నోట వెలువడే ప్రవక్త పద్ధతిలో నున్న దుఆ ఇది. ---- అనగా ఓ నా సజీవ దేవుడా! నాకు జీవితము ప్రసాదించే యజమాని. నేను నీ కరుణను కోరుచున్నాను.

దైవ గ్రంధము పవిత్ర ఖుర్ఆన్‌తో హజ్రత్ అమ్మాజాన్ (రజి) కు మితిమీరిన ప్రేమ యుండెను. వారు తరచు పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించేవారు. వారికి ఏదేని బాధ కలిగినప్పుడు లేదా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గుర్తుకు వచ్చినప్పుడు వారు పవిత్ర ఖుర్ఆన్ పఠనము మొదలు పెట్టేవారిని చాలా మంది చెప్తుంటారు. తమ మనశ్శాంతి పవిత్ర ఖుర్ఆన్‌లో అన్వేషించేవారు. ఏదేని కష్ట కాలము వచ్చినప్పుడు యాసీన్ అధ్యాయమును పఠించుట ప్రారంభించేవారు. ఇంతటి ప్రియమైన అధ్యాయమును ప్రజలు ఎందుకు మరణమునకే ప్రత్యేకించిరో తెలువదని వారనేవారు. వాస్తవానికి హుజూర్ ఇట్లనేవారు. యాసీన్ అధ్యాయము చదివినచో బాధ దూరమగును. వారి చూపు మందగించినప్పుడు ఒకరిని కూర్చోబెట్టుకొని పవిత్ర ఖుర్ఆన్ వినేవారు. తాము స్వయముగా పోషించిన అనాథ పిల్లలలో ఒకరిని దగ్గర కూర్చోబెట్టుకొని హదీసులు చదివించుకొని వినేవారు. మరణము సమీపించిన కాలములో ఈ ఉత్సాహము ఎంతో పెరిగెను. వినిపించేవాడు అలసిపోయేది. కాని వారి దాహము తగ్గేది కాదు.

హజ్రత్ అమ్మాజాన్ (రజి) హృదయములో ఖిలాఫత్ పట్ల మితిమీరిన విశ్వాసము, గౌరవము యుండెను. వర్తమాన ఇమామ్ ఆజ్ఞను వినుట

వారు కర్తవ్యముగా భావించేవారు. ద్వితీయ దైవనిర్ణయ మొదటి ప్రతిరూపమైన హజ్రత్ హకీమ్ మౌల్వీ నూరుద్దీన్ రజియల్లాహు అన్‌హు హజ్రత్ గారి సతీమణి ఆదర్శనీయముగా నా పట్ల విధేయత, గౌరవము చూపిరని పదే పదే అనేవారు. మియా మహ్మూద్ అహ్మద్, హజ్రత్ గారి సతీమణి నాకు విధేయత వహించిన విధముగా మరెవ్వరు వహించలేదని మరో సందర్భమున అనిరి. మరో నగరము పోవలసివచ్చినప్పుడు హజ్రత్ అమ్మాజాన్ (రజి) హుజూర్‌తో అనుమతి తీసుకొనేవారు. ఈ పద్ధతి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ కాలములో కూడ కొనసాగించిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు వారి కుమారుడైనను వారు (రజి) అయిన తర్వాత వర్తమాన ఇమామ్‌ను గౌరవించే విధముగా వారిని కూడ గౌరవించి, విధేయత వహించేవారు.

హజ్రత్ అమ్మాజాన్ (రజి) జమాఅత్ చందాలలో కూడ ఎంతో ఉత్సుకతతో పాల్గొనేవారు. ఇస్లాం ప్రచార కార్యములో ఎల్లప్పుడు శక్తిని మించి చందాలిచ్చేవారు. అహ్మదియ్య సంఘము కొరకు వారు వారు పెద్ద పెద్ద త్యాగములు సమర్పించిరి. మినారతుల్ మసీహ్ పిలుపు సందర్భమున ఒక వెయ్యి రూపాయలు వాగ్దానము వ్రాయించి ఢిల్లీలో నున్న ఒక తమ గృహమును విక్రయించి ఈ నగదు చెల్లించిరి. తహ్రీకె జదీద్ చందా ప్రకటన కొరకు సదా నిరీక్షించేవారు. ప్రకటన వెలువడగానే వెంటనే వాగ్దానము వ్రాయించి, అప్పుడు చెల్లించేవారు కూడ. ఇతర చందాలలో కూడ ఇదే ఉత్సాహము కనబరచేవారు.

హజ్రత్ అమ్మాజాన్ (రజి) పవిత్ర ఖుర్‌ఆన్, రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును పాటించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శిక్షణ ప్రభావముతో ప్రతి అభాగ్యునికి అండగా నిలిచేవారు. అనేక విధవరాళ్లు, బలహీన, నిరధార కుటుంబములు వారి పోషణలో పెరిగి, విశ్రాంతి జీవితము గడిపిరి. అనాథ బాలులతో ఆప్యాయత, ప్రేమపూర్వకముగా ప్రవర్తించేవారు. వారి పోషణ, శిక్షణ పట్ల కూడ శ్రద్ధ కలిగియుండేవారు. వారు సదా ఏవరో ఒక అనాథ బాలిక, బాలున్ని పోషించేవారు. వారి అనివార్య ఖర్చులను భరించడమే కాక వారి విశ్రాంతి, వసతులు, వారి విద్య, శిక్షణ, వారి మర్యాద, ఆత్మ గౌరవమును కూడ చూసుకునేవారు.

హజ్రత్ అమ్మాజాన్ (రజి) విశిష్టతలలో ఒకటి ఆతిథ్యము కూడ యుండెను. ఆతిథ్యము వారి ఆత్మ ఆహారముగా కనిపించేది.

రోగులను వారు పరామర్శించేవారు. ప్రతి అహ్మదీయునితో వారికి ఆప్యాయత, అనురాగము యుండెడిది. ఒకరి అనారోగ్యమును విని చాలా కలత చెందేవారు. సాధ్యమైనంత వరకు అతనికి సహాయము చేసేది. ప్రతి ఒక్కరితో సానుభూతి, ఆప్యాయతగా వ్యవహరించేవారు. హజ్రత్ సయ్యదహ్ నవాబ్ ముబారకహ్ బేగం రజియల్లాహు అన్ వారి గురించి ఇట్లనిరి.

"హజ్రత్ అమ్మాజాన్ (రజి) పేదల పట్ల హృదయపూర్వకముగా ఆప్యాయత కలిగియుండేవారు. అనుక్షణం ఒకరికి సహాయము చేయాలనే ఆలోచన వారికుండేది. ఒకరి పరిస్థితి విని దానములో వారి హస్తము మొదట స్పందించేది. తమ పనిమనుషులతో సానుభూతిగా వ్యవహరించేవారు".

చాడీలు, అపనింద, ఫిర్యాదు వంటి విషయములతో హజ్రత్ అమ్మాజాన్ (రజి) కు అతి ద్వేషము యుండెను. వారు స్వయముగా ఇటువంటి వాటిని ఇష్టపడేవారు కాదు, ఇతరు నుండి వినుటను ఇష్టపడేవారు కాదు.

హజ్రత్ అమ్మాజాన్ (రజి) కు అతిగా శ్రమించే అలవాటుయుండెను. అతి చిన్న పని కూడ తమ చేతితో చేయుటను ఇష్టపడేవారు.

అన్యారాధనతో హజ్రత్ అమ్మాజాన్ (రజి) కు అతిగా ద్వేషముండెను. చిన్న చిన్న విషయములలో కూడ దేవుని లక్షణములను ఇతరులతో జోడించుటను వారు ఇష్టపడేవారు కాదు. ఖాదియాన్‌లో ఒక సారి వారు మంచముపై పరుండి యుండిరి. తరచు రేడియో వార్తలు వారికి వినిపించే గౌ॥ ఖాలా రహ్మాని గారిట్లనిరి. "ఆంగ్లేయుల కొరకు బలిఅగుదును గాక! ఇంట్లో కూర్చొని ప్రపంచ వ్యాప్త వార్తలు వినే రేడియోను వారు ఆవిష్కరించిరి". వారు వెంటనే లేచి కూర్చొని నిస్సంకోచముగా ఇట్లనిరి. మొదట మానవున్ని పుట్టించి ఆ మానవునికి ఇటువంటి వస్తువులు ఆవిష్కరించే తెలివి ఇచ్చిన దేవునికి త్యాగమగుము".

వారు కవయిత్రి కూడ. ఒక సారి పండుగ సందర్భమున హజ్రత్ నవాబ్ ముబార్క బేగం రజియల్లాహు అన్‌హు కు క్రింద వ్రాయబడిన కొన్ని పంక్తులు వ్రాసిచ్చిరి.

అనగా నీ ఇంట్లో కూర్చొని నీవు సంతోషముగా నున్నావు. సర్వ కలతల నుండి దూరముగా స్వతంత్రముగా నున్నావు. తన చుట్టు పిల్లలను చూసుకుంటూ ఆడుతూ, పాడుతూ దైవానుగ్రహముతో పండుగ కాదు పండుగలు జరుపుకో. కాని తన కూతురు దూరమైన ఆమె పరిస్థితి ఏమిటి, నీవు ఆమెను మరచిపోయినావు, కాని నీవు ఆమెకు గుర్తున్నావు.

శ్రోతలారా! తమ భర్తలు, తమ బంధువులను చక్కగా చూసుకోవలెనని హజ్రత్ అమ్మాజాన్ (రజి) ఆదేశించేవారు. తమ భర్తతో మంచిగా వ్యవహరించుచు, అతని పట్ల శ్రద్ధ చూపిన స్త్రీతో ఆమె సంతోషపడేవారు. అమ్మాయిల వివాహము సందర్భమున వారు చేసిన ఉపదేశములను ప్రతి అమ్మాయి గుర్తుంచుకొని వాటిని ఆచరించవలెను. వారిట్లనిరి.

తమ భర్తతో గుప్తముగా లేదా రహస్యముగా నుంచదలచిన ఏ పని చేయకూడదు. భర్త చూడకున్నా అల్లాహ్ చూడును. తుదకు ఆ విషయము బహిర్గతమై స్త్రీ గౌరవమును కోల్పోవును.

వారి ఇష్టానికి వ్యతిరేకముగా ఏదేని పని జరిగినచో దాచుటకు ప్రయత్నించకూడదు. స్పష్టముగా చెప్పవలెను. ఎందుకనగా గుప్తముగా నుంచుటలో తుదకు విషయము బహిర్గమై మర్యాద మట్టిలో కలియును.

వారు కోపముగా యున్నప్పుడు మాట్లాడకూడదు. మీపై, పనిమనిషిపై లేదా ఏదేని బాలునిపై కోపము యున్నప్పుడు వారు యదార్థములో లేరని మీకు తెలిసినా అప్పుడు మాట్లాడకుము. కోపము తగ్గిన తర్వాత నెమ్మదిగా యదార్థము, వారి పొరపాటును వివరించవలెను. కోపములో పరుషనితో వాదించే స్త్రీ గౌరవము నిలబడదు.

వారి చిరంజీవులను, చిరంజీవుల సంతానమును తమ వారిగా భావించవలెను. మీతో ఎవరైనా దుష్టత్వముతో వ్యవహరించినా మీరలా వ్యవహరించకూడదు. నీవు హృదయములో కూడ అందరి మేలును కోరవలెను. ఆచరణలో కూడ ఎవరితో ప్రతీకారము తీసుకోకూడదు. అల్లామ్ సదా మీకు మేలు కలిగించునట్లు మీరు చూచెదరు.

అత్త, ఆడపడుచులను గౌరవించవలెను. చాలా స్త్రీలలో ఈ లోపముండును. అత్త, ఆడపడుచుల చిన్న చిన్న విషయమును తమ భర్తల ముందు చెప్పడమే కాకా తాము స్వయముగా కొన్ని శిసయములు కలుపుదురు. దీని ఫలితముగా ఇంట్లో వివాదము, అశాంతి ఏర్పడును. జాగ్రత్త సుమా! నీవు ఇటువంటి నీచమైన, అసమంజస విషయముల నుండి దూరముండుము. ఎక్కడ జరిగిన విషయమును అక్కడే వదిలి వేయుము. లేనిచో మిమ్ములను ప్రతి వ్యక్తి ద్వేషించును.

**జమాఅత్ సభ్యులు ఈ దుఆలను అధికముగా పఠించగలరు.**

సయ్యిదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇంగ్లాండ్ వార్షిక బహిరంగ సభ మొదటి రోజు అనగా దివి: ఆగష్టు 3, 2018న ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ క్రింది దుఆలను మరియు దురూద్ షరీఫ్‌లను అధికముగా పఠించమని జమాఅత్ సభ్యులకు సూచించడం జరిగింది.

(1) اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلٰى اٰلِ اِبْرَاهِيْمَ وَعَلٰى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ اَللّٰهُمَّ بَارِكْ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلٰى اِبْرَاهِيْمَ وَعَلٰى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ۔

**1) అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్‌తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

(2) رَبَّنَا لَا تُزِغْ قُلُوْبَنَا بَعْدَ اِذْ هَدَيْتَنَا وَهَبْ لَنَا مِنْ لَّدُنْكَ رَحْمَةً ۚ اِنَّكَ اَنْتَ الْوَهَّابُ (آل عمران:9)

**2). రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్‌హదైతనా వ హబ్‌లనా మిల్లదున్‌కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ (ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

(3) رَبَّنَا اغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَاِسْرَافَنَا فِيْٓ اَمْرِنَا وَثَبِّتْ اَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ (آل عمران:148)

**3). రబ్బనా అఘ్ఫిర్‌లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (ఆలే ఇమ్రాన్:148)**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహాన అవకతవకలను క్షమించుము. ( యుద్ధరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము.అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

(4) رَبَّنَا ظَلَمْنَآ اَنْفُسَنَا وَاِنْ لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ

**4). రబ్బనా జలమ్‌నా అన్ ఫుసనా వ ఇన్ లమ్ తఘ్ఫిర్‌లనా వ తర్ హమ్‌నా లనకూనన్న మినల్ ఖాసిరీన్ (ఆరాఫ్: 24).**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము మా ప్రాణాలపై దౌర్జ్యము చేసుకున్నాము. ఒకవేళ నీవు మమ్ము క్షమించనిచో, మాపై కరునించనిచో మేము నష్టపోయేవార మగుదుము.

(5) رَبَّنَآ اٰتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ (البقرہ:202)

**5). రబ్బనా ఆతినా ఫిద్దునియా హసనతన్ వఫిల్ ఆఖిరతి హసనతన్ వఖీనా అజా బన్నార్ . (బఖ్రాహ్: 202)**

అనువాదము: ఓ నా ప్రభువా! మాకు ఈ ప్రపంచములో మంచిని ప్రసాదించుము, పరలోకములో శ్రేష్టతను అందించుము. మమ్ము నరకాగ్ని నుండి కాపాడుము.

(6) اَللّٰهُمَّ اِنَّا نَجْعَلُكَ فِيْ نُحُوْرِهِمْ وَنَعُوْذُ بِكَ مِنْ شُرُوْرِهِمْ

**6). అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుబువుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము.

(7) رَبِّ كُلُّ شَيْءٍ خَادِمُكَ رَبِّ فَاحْفَظْنِيْ وَانْصُرْنِيْ وَارْحَمْنِيْ (الہامی دعا حضرت مسیح موعودؑ)

**7). రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బి ఫ అఫిజ్‌ని,వన్‌సుర్‌ని,వర్ హమ్‌ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

## ఉపశాఖల వార్షిక సమావేశాల తేదీల ఆమోదము

సయ్యిద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ భారత ఉపశాఖల 2018 వార్షిక సమావేశాలకు ఈ క్రింది తేదీలను తమ కరుణతో ఆమోదించినారు.

1. మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

2. మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, అత్ఫాలుల్ అహ్మదియ్య భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

3. లజ్నా ఇమాఇల్లాహ్, నాసిరాతుల్ అహ్మదియ్య భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

శాంతి నిలయమైన ఖాదియాన్ ఆధ్యాత్మిక వాతావరణములో జరిగే ఈ సమావేశములలో పాల్గొనుటకు ఉపశాఖలకు చెందిన స్త్రీ, పురుషులు ఇప్పటి నుండే సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْاَقَاوِيْلِ ۔ لَاَخَذْنَا مِنْهُ بِالْيَمِيْنِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِيْنَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

(12వ పేజి తరువాత.)

వ్యభిచారము. ఈ లోపములను వదులుటకు నేను చాలా ప్రయత్నించితిని. కాని నేను నా ప్రయత్నంలో సఫలం కాలేకపోయితిని. నాకు తగిన మార్గము చూపగలరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు నుడివిరి. నీవు నాతో ఒక పాపమును వదులటకు వాగ్దానము చేయుము. ఇతర రెండింటిని నేను విడిపించెదను. అందుకు అతడు నేను వాగ్ధానము చేయుచున్నాను, ఏ పాపమును విడిచిపెట్టవలెనో చెప్పగలరని అతడు మనవి చేసెను. నీవు అబద్ధమును వదిలి పెట్టుమని హుజూర్ (స) అతడికి ఉపదేశించిరి. కొన్ని రోజుల తరువాత అతడు తిరిగివచ్చి ఇట్లనెను. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను మీ ఆదేశమును పాటించితిని, ఫలితముగా నాలో ఉన్న పాపములన్నియు దూరమైనవి. అదెలా జరిగినదో వివరించుమని హుజూర్ (స) ఆదేశించిరి. అతడిట్లు వివరించెను. ఒకరోజు నా మనసులో మద్యపానము సేవించవలెననే ఆలోచన కలిగెను. నేను మద్యము సేవించుటకు సిద్ధమైతిని. అంతలోనే ఒక ఆలోచన కలిగెను. ఒకవేళ నా మిత్రులలో ఎవరైనా నీవు మద్యము సేవించితివా? అని ప్రశ్నించినచో ఇంతకు ముందు నేను సేవించలేదని చెప్పేవాడిని. కాని ఇప్పుడు నేను సత్యమే పలుకుతానని వాగ్దానము చేసితిని. కావున నేను మద్యము సేవించినానని చెప్పినచో నా మిత్రులు నా నుండి దూరమగుదురు. త్రాగలేదని చెప్పినచో అబద్ధమగును. కాని అబద్ధము చెప్పనని ప్రతిజ్ఞ చేసితిని. అందుకే నేను మద్యము సేవించే ఆలోచనను వదిలివేశాను. అదే విధముగా నేను వ్యభిచారము గురించి మనస్సులో ఆలోచించితిని. దాని గురించి కూడ నా హృదయంలో ఇదే సంవాదన జరిగింది. నా మిత్రులు నన్ను ప్రశ్నించితే నేను ఏమని సమాధాన మిచ్చెదను. ఒకవేళ నేను వ్యభిచారము చేసినానని తెల్పినచో నా మిత్రులు నా నుండి దూరమగుదురు. చేయలేదని చెప్పినచో అది అబద్ధమగును. కాని నేను అబద్ధము చెప్పనని ప్రతిజ్ఞ చేసితిని. ఈ విధముగా నాకు నా మనస్సుకు మధ్య చాలా రోజుల వరకు సంఘర్షణ జరిగింది. కొంత కాలము వరకు ఈ రెండు చెడు వ్యసనాల నుండి దూరముండటం వలన వాటి పట్ల ఆసక్తి తగ్గినది. సత్యము పలుకుటను అలవర్చుకున్నందుకు ఇతర లోపాల నుండి కూడ నేను విముక్తి పొందితిని.

**శోధించుటకు నివారణ, సదాభిప్రాయ ఆదేశము :-**

రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం శోధించుటను నివారించేవారు. ఒకరిపై మరొకరు సదాభిప్రాయమును కలిగి ఉండవలెనని ఆదేశించేవారు. హజ్రత్ అబూహురైర(రజి) వ్యాఖ్యానము ప్రకారము హుజూర్ (స) ఇట్లు ఆదేశించేవారు. దురాలోచన దరి చేరకుము. ఎందుకనగా దురభిప్రాయము అతి పెద్ద అసత్యము. శోధించకుము. అవమానకరముగా ఇతరులను నామకరణం చేయకుము. ఈర్ష్య పడకుము. పరస్పరం వైరము పెంచుకోకుము. అందరు అల్లాహ్ దాసులమనే గుర్తుంచుకొనుము. దైవాదేశానుసారము పరస్పర సోదరాభిమానం పెంచుకొనుము. మరల ఇట్లు ఆదేశించేవారు. ప్రతి ముస్లిం ఇతర ముస్లింనకు సోదరుడే. అతనిని హింసించడు. ఆపదలో ఉండగా నిర్లక్ష్యం వహించడు. ధనము, విద్య మరో ఇతర వస్తువు అల్పముగా ఉన్నందున అతన్ని నీచుడిగా భావించడని గుర్తుంచుకొనుము. దైవభీతి మానవుని హృదయములో జన్మించును. తన సోదరున్ని అల్పునిగా భావించుటయే మానవున్ని అల్పునిగా భావించుటయే మానవున్ని మలినము చేయుటకు చాలు. ఒక ముస్లిం ప్రాణము, గౌరవము, ధనముపై మరో ముస్లిం దాడి చేయుట అధర్మము. అల్లాహ్ శరీరము, ముఖమును చూడడు. మీ కర్మల బాహ్య స్థితిని కూడ చూడడు. అతడు మీ హృదయాల సంకల్పమును బాగుగా ఎరుగును. (ముస్లిం కితాబుల్ బిర్ర్ వస్సిలహ్)

**వ్యాపారములో మోసము తగదు:-**

ముస్లింలు మోసమునకు పాల్పడకూడదని వారు (స) ప్రత్యేక శ్రద్ధ వహించేవారు. ఒకసారి హుజూర్ (స) బజారులో వెళ్ళుచుండగా ఒక ధాన్యపు రాశిపై వేలం పాట జరుగుచుండడంను హుజూర్ (స) చూసిరి. హుజూర్ (స) తమ చేతిని ఆ ధాన్యపులోన పెట్టగా ధాన్యము లోన తడిగా, పైన ఎండినట్లుగా ఉండెను. వెంటనే హుజూర్ (స) తమ చేతిని బయటికి తీసి ఇదేమిటని విక్రేతను ప్రశ్నించిరి. అందుకు ఆ విక్రేత ఓ రసూలుల్లాహ్! వర్షము వలన ధాన్యము తడిసినదని సమాధానమిచ్చెను. అప్పుడు అలా అయినచో ప్రజలు ఈ విషయమును తెలుసుకొనుటకు అనుకూలముగా నీవు తడిసిన భాగమును ఎందుకు పైన ఉంచలేదని ప్రశ్నించిరి. ఆ తరువాత మోసమునకు పాల్పడే వ్యక్తి సమాజమునకు ఉపయోగపడలేదని వారు హితువు పలికిరి. (ముస్లిం) మరల వారిట్లు గట్టిగా నొక్కి చెప్పేవారు. వ్యాపారములో ఎన్నటికి మోసము ఉండరాదు. చూడనిదే ఏ వస్తువు కొనుగోలు చేయకుము. ఒకరు బేరమాడుచుండగా మరొకరు బేరమాడకూడదు. ధర పెరిగిన తర్వాత విక్రయించి లబ్ది పొందే ఉద్దేశముతో వస్తువులను నిలువ చేయకూడదు. అవసరము గల వారికి వెంట వెంటనే వస్తువులు సరఫరా చేయవలెను.

**నిరాశ:-**

నిరాశ దృక్పథమును వారు (స) తీవ్రముగా వ్యతిరేకించేవారు. సమాజములో నిరాశ కల్పించే మాటలు మాట్లాడు వ్యక్తి ఆ జాతి వినాశమునకకు బాధ్యుడగునని వారు ఉపదేశించేవారు. ఎందుకనగా ఇటువంటి విషయములు వ్యాపించినచో జాతి ధైర్యము కోల్పోయి, బలహీనపడును. అహం, గర్వము కూడ సమాజమును క్షీణత వైపునకు తీసుకెళ్ళును. అందుచే వాటిని ప్రదర్శించకూడదని హితవు పలుకేవారు. ఈ రెండింటిలో మధ్యేమార్గమును అవలంభించుచు అటు అహంను, గర్వంను ప్రదర్శించకుండా, ఇటు నిరాశ, నిరుత్సాహామునకు లోను కాకకూడదని హితబోధ చేసేవారు. కష్టపడే తత్వమును పెంచుకొని ఫలితమును అల్లాహ్ నుండి ఆశించవలెను. తన సమాజము ప్రగతి సాధించాలనే కోరిక అతనిలో ఉండవలెను. కాని మనస్సులో అహం, గర్వము ఉండకూడదు.

**జంతువులతో సత్ప్రవర్తన:-**

జంతువులను హింసించుటను హుజూర్(స) కఠినముగా ఖండించేవారు. ఇస్రాయీల్ సంతతిలో ఒక మహిళ తన పిల్లిని ఆకలితో చంపినందుకు శిక్షకు గురైనదని ప్రవచించేవారు. గడిచిన పక్షములలో ఒక వ్యక్తి ఒక నీరు గల లోతైన గుంత తీరములో నీరు త్రాగలేక దాహముతో నిలబడిన ఒక కుక్కను చూసెను. అతడు తన పాదరక్షలను విప్పి నీటి కుంటలో వేసి ఆ పాదరక్షలో వచ్చిన నీటితో ఆ శునకపు దాహార్తి తీర్చెను. అతని ఈ పుణ్య కార్యము వలన ఆ వ్యక్తి గత పాపములన్నియు అల్లాహ్ క్షమించెనని వారు (స) తెలిపిరి.

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పిస్తూ వారికి తారసపడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 04 OCT 2018 Issue No. 40

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు.

## " నబీయోంక సర్దార్ " పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.

### పరస్పర సహకారం:-

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులను ఎల్లప్పుడు పరస్పర సహకారముతో పనులు చేసుకోవాలని ఆదేశించేవారు. వారు తమ సంఘ ప్రజల కొరకు ఈ నియమమును విధించియుండిరి. పరిహారము చెల్లించవలసిన నేరము ఎవరితోనైన జరిగినప్పుడు పరిహారము చెల్లించలేని స్థితిలో అతడున్నచో వీధి, నగరము, జాతి ప్రజలు కలసి ఆ పరిహారమును చెల్లించవలెను.

పలువురు ధర్మసేవ నిమిత్తం వారి వద్దకు వచ్చేవారు. అటువంటి వారి భారమును మోయుమని, వారి అవసరాలను తీర్చవలెనని వారి బంధువులకు ఉపదేశించేవారు. హజ్రత్ అనస్ (రజి) ఇట్లు తెల్పిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఇద్దరు సోదరులు ఇస్లాంను స్వీకరించిరి. ఒక సోదరుడు రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఉండసాగిరి. రెండవ సోదరుడు తన కార్యములలో నిమగ్నమయ్యేను. పని చేయు సోదరుడు తన సోదరుని గురించి ఈ పనికి మాలిన వాడు కూర్చొని ఉంటాడు. ఏ పని చేయడని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఫిర్యాదు చేసెను. వారిట్లనిరి. ఇటుల అనకుము. అల్లాహ్ అతని ద్వారనే నీకు అహారమందించును. కనుక ఇతని సేవ చేయుము. ధర్మ సేవకై ఇతనికి స్వేచ్ఛ కల్పించుము. (తిర్మిజి).

ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణించుచుండిరి. కొంత దూరం ప్రయాణించిన తరువాత ఒకచోట గుడారములు వేయబడెను. గుడారములు వేయుటకు, శిభిరమునకు అవసరమున్న ఇతర అనివార్య పనులకై అనుచరులు మైదానములో వ్యాపించిరి. పనులన్ని వారు పరస్పరము విభజించుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఏ పని అప్పగించలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీరు నావంతుకు ఏ పని వదిలి పెట్టలేదు. నేను వంట చేయుటకు కట్టెలను సమకూర్చెదను. అందుకు అనుచరులు ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! పనులు చేయుటకు మేమున్నాము కదా. మీరెందుకు కష్టపడెదరు. పనులలో భాగము పంచుకొనుట నా బాధ్యత అని వారనిరి. కనుక అనుచరులు వంట చేయుటకు హుజూర్ (స) అడవి నుండి కట్టెలు తీసుకవచ్చిరి. (జర్ఖానీ సంపుటి 4, పుట 306)

హుజూర్(స) సదా ఇట్లు ఉపదేశించేవారు. అనవసరముగా ఇతరుల కార్యముల గూర్చి విమర్శలు చేయకుము. మీతో సంబధము లేని సమస్యలలో జోక్యము కల్పించుకొనకుము. ఎందుకనగా ఇటుల ఉపద్రవము ఏర్పడును. వారిట్లు ప్రవచించేవారు. ప్రత్యక్షముగా తమకు సంబంధము లేని విషయాలలో అనవసరముగా జోక్యము చేయకపోవడం, ఒక వ్యక్తి ఇస్లాంనకు గొప్ప ఉదాహరణ. వారి ఈ ప్రవర్తనను పర్యవేక్షించినచో ప్రపంచములో శాంతి స్థాపించబడును. వేలాది పీడనములు తలెత్తుటకు కారణమేమనగా ఆపదలో ఉన్న వారికి సహాయము చేయుటకు సిద్ధపడని వారు ఇతరుల సమస్యలలో అకారణముగా విమర్శలు చేయుటకు సిద్ధమగుదురు.

### సత్యము:-

రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తి గతముగా సత్యము పలుకుటలో ఉన్నత శిఖరానికి చేరుకొని ఉండిరి. అందుకే వారి జాతి ప్రజలు వారిని సత్యవంతుడని నామకరణం చేసిరి. వారి సంఘమును కూడ సదా సత్యముపై స్థిరముగా ఉండుటకు వారు ఉపదేశించేవారు. అబద్దపు సందేహము కూడ ఉండని సత్యపు ఉన్నత స్థానముపై అనుచరులను నిలుపవలెనని వారు ప్రయత్నించేవారు. వారిట్లు ప్రవచించేవారు. సత్యమే సత్కార్యమునకు కారణమగును. సత్కార్యమే మానవునికి స్వర్గమందించును. సత్యము అసలు స్థానమేమనగా అల్లాహ్ దృష్టిలో సత్యవంతుడనే బిరుదు పొందే వరకు మానవుడు సదా సత్యమే పలుకవలెను. (బుఖారి, ముస్లిం)

ఒకసారి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు అనేక ముస్లిముల హత్యకు కారకుడైన ఒక వ్యక్తి ఖైదీగా వచ్చెను. ఇతను హత్యకు అర్హుడిగా ఉండెనని హజ్రత్ ఉమర్ (రజి) భావించి అదే పనిగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు చూచుచూ వారు సంజ్ఞ చేసినచో అతనిని హతమార్చవలెనని ఎదురుచూస్తుండెను. హజ్రత్ ఉమర్ (రజి) అక్కడి నుండి వెళ్ళిపోయిన తరువాత ఆ ఖైదీ ఓ రసూలుల్లాహ్! నేను హత్యచేయబడుటకు అర్హుడనని హజ్రత్ ఉమర్ వాదించెను. అయినా కూడ మీరు నన్ను ఎందుకు హతమార్చలేదని ఎదురు ప్రశ్న వేసెను. ఆపై మరల ఇట్లనెను. ఓ రసూలుల్లాహ్ ! ఒకవేళ మీరు కనుసైగా చేసినచో నేను అతనిని హతమార్చేదనని హజ్రత్ ఉమర్ (రజి) అడిగినను మీరెందుకు కనుసైగా చేయలేదని ప్రశ్నించెను. అందుకు హుజూర్ (స) ఇలా సమాధానమిచ్చిరి. దైవ సందేశహరుడు మోసమునకు పాల్పడడు. నేను ఒకవైపు ఆప్యాయతతో మాట్లాడుచుండగా మరోకవైపు హతమార్చవలెనని ఏ విధముగా కనుసైగా చేయగలను.

మరొక సందర్భమున ఒక వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఇట్లనెను. ఓ రసూలుల్లాహ్! నాలో మూడు లోపములు గలవు. ఒకటి అబద్దము. రెండవది మద్యపానము. మూడవది

(11వ పేజిలో చదువుము)

### 124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz